
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



ఏలూరు | సంపుటి:01 | సంచిక:76 | మంగళవారం | మార్చి 11, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


# వర్మ ఇది నీ కర్మేనా..?

-నీ త్యాగం మరువలేనిది...
-నీ మౌనం ఇంకా మంచిదే..
-మీ నాయకుడి మీద నమ్మకం చాలా గొప్పది.
-పదవులకు మీరు పనికిరారా




-మీకు పదవులతో పనిలేదని మీ నాయకుడు అనుకున్నాడా
-పిఠాపురం లో సవతి పోరు తప్పదా..
-పవన్ కల్యాణ్ తో సీటే గల్లంతయింది..
-దొరబాబు చేరికతో రాజకీయ దూరం తప్పదేమో..
-ఇక మీకు విశ్రాంతి అవసరమని భావించారా...
-ముఖ్యమంత్రి మనోగతం వేరే ఉందా..
-పిఠాపురం కోటపై ఇక పట్టు తప్పునట్లేనా...
-కూటమి వరలో వర్మ ఒదిగి ఉంటాడా...
-ఒంటరిని కాదని పట్టుసాధిస్తాడా...
-చిన బాబు తన సైన్యానికి జై కొడుతున్నాడా...
-యువ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తున్నారా..
-సీనియర్లు చినబాబు చిత్తమెరిగి నడుచు కోవాలా...
-చంద్రబాబే ఇలా చేస్తున్నాడా
-ఎమ్మెల్సీ ఎంపికపై ఎన్నెన్నో అనుమానాలు...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

వర్మ ఈ పేరు రాష్ట్ర ప్రజలకు పరిచయం అక్కర్లేనిది.రెండు దశాబ్దాల రాజకీయ జీవితంలో గెలుపోటములు చూసిన వర్మ ఈ ఏడు ఎదురైన అనుభవాలు ఎంతో ఆవేదన కలిగించేలా ఉన్నాయి.త్యాగం కూడా ఒక హద్దు వరకే ఉంటుంది. వర్మ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం లో జరిగిన సార్వత్రిక ఎన్నికలు టీడీపీ నాయకుల జీవితాల్లో పెనుమార్పులు తెచ్చిపెట్టాయి.గెలుపు అనేది ఎవరూ కూడా ఉహించని విదంగా తమ తలుపు తట్టింది. గత ప్రభుత్వ అసంబద్ధ విధానాలు కావచ్చు కూటమి పార్టీల శ్రమ ప్రజల మనస్సులను తమ ఓటు బ్యాంకు గా చేసుకోవడం లో సఫలీకృతం అవ్వడం కావచ్చు.

మిగతా 2లో

## ప్రభుత్వ సేవల్లో 100 శాతం నాణ్యత, సంతృప్తి వ్యక్తం కావాలి

-అధికారులు, ఉద్యోగుల తీరుపై ఎక్కడా ఫిర్యాదులు రాకూడదు
-వర్క్ ఫ్రం హోంపై సర్వే నివేదిక ఆధారంగా నూతన పాలసీ
-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
-రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
-వివిధ పథకాల అమల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో సమీక్ష
-ప్రతివారం నాలుగు శాఖల చొప్పున 16 శాఖలపై పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ స్టడీ



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్ధిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలుచేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం సూచించారు.

మిగతా 2లో



## 12న 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం

-అన్ని సంఘాలను కలుపుకుని యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
-వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు
-ఫీజు రీఇంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వం దిగివచ్చేవరకూ పోరాడదాం
-నేడు యూనివర్శిటీల లోపల లేదా బయట యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ
-12న అన్ని యూనివర్శిటీల నుంచి పెద్ద ఎత్తున ర్యాలీలు


ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

ఈనెల 12న చేపట్టిన 'యువత పోరు' ద్వారా రాష్ట్రంలో యువతను, నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. యువత పోరు నిరసన కార్యక్రమంపై తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శులు, రీజనల్ కోఆర్డినేటర్లు, విద్యార్థి, యువజన విభాగం నేతలు, 13 యూనివర్శిటీల విద్యార్థి నాయకులు, మేధావులు, విద్యారంగ ప్రముఖులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు, యువతను నిలువునా మోసగించిన

మిగతా 2లో

## ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పు వెలువరించిన నల్గొండ కోర్టు

## ఏ2గా ఉన్న సుభాష్ శర్మకు మరణశిక్ష



ప్రజాభూమిప్రతినిధి,నల్గొండ :-

అప్పట్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ రెండో అడిషనల్ సెషన్స్ కోర్టు తుది తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2గా ఉన్న సుభాష్ శర్మ కు న్యాయస్థానం తాజాగా మరణశిక్ష విధించింది. సుభాష్ శర్మ బీహార్ కు చెందిన నేరస్తుడు. ఈ కేసులో మిగిలిన ముద్దాయిలకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.



మిగతా 2లో


## ఎంఎల్‌ఏ కోటాలో ఎంఎల్సీ స్థానానికి నలుగురు కూటమి అభ్యర్థులు నామినేషన్ దాఖలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యుల కోటాలో ప్రకటించబడిన ఐదు శాసన మండలి సభ్యుల ఎన్నికకు కూటమికి చెందిన నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చివరి రోజైన సోమవారం నామినే షన్లు దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజెపి కూటమి లోని జనసేన పార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా, టీడిపీ కి చెందిన ముగ్గురు అభ్యర్థులు మరియు బీజెపీ కి చెందిన ఒక అభ్యర్థి నేడు నామినేషన్లు దాఖలు చేయడంతో మొత్తం ఐదు స్థానాలకు ఐదురుగు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. తొలుత టీడీపీ కి చెందిన ముగ్గురు అభ్యర్థులు వరుసగా బీద రవిచంద్ర, బి.టి. నాయుడు, కావలి గ్రీష్మ తమ నామినేషన్లను దాఖలు చేయగా

మిగతా 2లో

# తమ్ముడి ఆస్తి అన్నకు వస్తుందా...?




-తమ్ముడి సెల్ ఫోన్ అన్న వాడుకోవచ్చు...
-తమ్ముడి అకౌంట్ అన్న సంతకాలు చెల్లుబాటు అవుతాయా ..
-ఈ అన్న దమ్ముల కోసం ఆర్బీఐ నిబంధనలు మార్చారా..
-తమ్ముడికే తిఖానా లేదు...అన్న పరమాన్నం పెడతాడట..
-అక్క చెల్లి అంటూ ఆపదల్లోకి నెట్టేస్తే..
-నేనున్నానంటూ అనడం...అడ్రెస్ లేకుండా పోవడం..
-ఇరికించి ఇబ్బందులు పాలు చేసి ఇల్లు వదిలి రాకపోవడం..
-ప్రపంచంలో ఏడు వింతలు ఉంటే ఇదొక వింత..
-మాటలే కోటలు దాటాతాయి..చేతలు మాత్రం వరండా దాటవ్..
-తమ్ముడొక మహనీయుడు.. అన్నొక అపరదాన కర్ణుడు..
-తమ్ముడు లీలలకు అన్న బాధ్యత వహిస్తాడా...
-తమ్ముడి పాపాలు మాత్రం అన్నకు పట్టవంటా....
-ఎందరి పరువు తీసి వీడి పరువు పోయిందని పుకార్లు...
-పరువుకే పరువు పోతుంది ఆ చరిత్ర తెలిస్తే...
-చైతన్య ను అడిగితే తెలుస్తుంది ఆ చరిత్ర...
-అప్సర థియేటర్ దగ్గరి అంగడి లో ఉంది అసలు చరిత్ర..
-ఎందుకో మరి ఈ పిచ్చి కూతలు.... ఆయన ఐదు వేలు ఇవ్వలేదని ఆర్తనాదాలు పెడితే...
-శివపూజ పేరుతో బాబాయి అబ్బాయి కి హ్యాండ్ ఇస్తే..
-ఈ చిత్త శుద్ధి చూసి సిగ్గు పడలా...
-ఏమిటో ఆ పీకుడు...ఈ పీకుడు...
-నిలువ నీడలేక ...మ్యాంగో చెట్టు గతి అయితే...
-ఈ గఫ్ఫాలు ఎందుకురా బేబీ...
-ఏమిటా గబ్బు కూతలు ...గలీజు పనులు..

## అమరావతిలో సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల కమిటీ కీలక నిర్ణయాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో నేడు మంత్రుల కమిటీ సమావేశమైంది. దీనిపై మంత్రి నారాయణ స్పందిస్తూ... రాజధాని అమరావతిలో సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గతంలో 131 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయని వెల్లడించారు. అందులో 31 మందికి కేటాయించిన భూములను కొనసాగిస్తామని వివరించారు. రెండు సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్చామని తెలిపారు. మరో 16 సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్పు, విస్తరణపై నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. 13 సంస్థలకు కేటాయించిన భూముల రద్దుకు నిర్ణయించామని అన్నారు. గత ప్రభుత్వం కక్ష సాధింపుతో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని నారాయణ విమర్శించారు.

# వర్మ ఇది నీ కర్మేనా..?

మొదటిపేజీ తరువాయి

కారణం సందర్భం ఏదయినా కూటమి పార్టీలకు అదికారం దక్కింది.ఇలా అధికారం రావడానికి కూటమిలో భాగస్వామ్యం అయిన జనసేన కీలక పాత్ర పోషించింది.అందులో భాగంగా జనసేనాని పిఠాపురం స్థానం ఎంపిక చేసుకోవడం జరిగింది. అయితే అప్పటికే అక్కడ అన్ని విధాలుగా కార్యకర్తలను చక్కదిద్దుకొన్న వర్మను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బుజ్జగించి ప్రభుత్వం రాగానే హోంమంత్రి పదవి వర్మకే అని ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. అనుకున్నట్లుగానే కూటమి ప్రభుత్వం ఏర్పడింది హోమ్ మంత్రి కాదుగా ఏ మంత్రి పదవి రాలేదు... అధిష్టానం ఇవ్వలేదు.ఆ తరువాత చిన బాబు కు సపోర్ట్ గా మాట్లాడుతూ అటు చంద్రబాబు తో సఖ్యత పెంచుకుంటూ పోతున్న తరుణంలో మార్చిలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీటు ఇస్తారని ప్రచారం ముమ్మరంగా జరిగింది.9నెలల తరవాత మగబిడ్డ పుడతాడని ఆశించి బంగపడ్డ చందానా వర్మకు ఈ పదవి కూడా లేకుండా పోయింది.ఇక ఎదయున నామినేటెడ్ పదవులు ఉన్నాయా అంటే అవి కూడా అంతగా ఏమి లేని పరిస్థితి. పోనీ వచ్చే ఎన్నికల్లో అయిన పిఠాపురం స్థానం వర్మకు ఇస్తారా అంటే అది కూడా అక్కడ గ్యారెంటీ లేని పరిస్థితి. కారణం కూటమి మైత్రి ఇలాగే కొనసాగితే జనసేనాని అక్కడ పోటీ చేస్తే వర్మకు నో చాన్స్.కూటమి కొనసాగి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వేరే నియోజకవర్గము ఎంచుకుంటే అప్పటికే వైసీపీ నుంచి జనసేన లో చేరిన దొరబాబు రెడీగా ఉన్నాడు.అప్పుడు కూటమి తరపున వర్మకు అవకాశం ఉండదు. కూటమి విడిపోతే ఆనాటి పరిస్థితిని బట్టి వర్మ కర్మ (కర్మ అంటే పని) ఎలా ఉంటే అలా ఆనాడు ఆలోచనలు ఉంటాయి. అయితే ఈ నాలుగు సంవత్సరాలు ఇక కూటమి ప్రభుత్వం లో వర్మకి వందనాలు తప్ప ఇంకేమి ఉండవు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు ప్రభుత్వం అధికారంలో ఉన్న తమ నాయకుడికు గుర్తింపు లేకపోయినా కూడా వర్మ వెంటే నడిచి మరో నాలుగు సంవత్సరాలు వేచిచూస్తారని అనుకోవడం పొరపాటు అవుతుందనేది జగమెరిగిన సత్యం. ఆయితే ప్రధానంగా టీడీపీ పార్టీలో కొంత మార్పులు చోటు చేసుకుంటున్నాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి.పార్టీ నిర్మాణం పై పూర్తి స్థాయిలో యువనేత నారా లోకేష్ పట్టు సాదించే దిశగా కార్యాచరణ వేస్తున్నాడనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగా చంద్రబాబు నాయుడు తో కొనసాగుతున్న సీనియర్ లకు కొంచెం ప్రాధాన్యత ఇవ్వకుండా యువనేత వర్గాన్ని యువకులు పూర్తిగా లోకేష్ నాయకత్వం కోసం పని చేసే వారి కోసం పదవుల్లో గాని ఇతర పార్టీ కార్యక్రమాలలో గాని ఆచితూచి అడుగులు వేస్తున్నారనేది ఆ పార్టీ నాయకులు ద్వారా వెల్లడవుతోంది. ఇందులో భాగంగానే పిఠాపురం వర్మకు మొండిచేయి లభించిందనే చర్చలు నడుస్తున్నాయి.అలాగే దేవినేని ఉమా, బుద్దా వెంకన్న మరికొంత మంది నేతలకు అశాభంగం కలిగినట్లు తెలుస్తోంది

# తమ్ముడి ఆస్తి అన్నకు వస్తుందా...?

చెప్పుతినే కుక్క చెరకు తీపి ఎరుగునా అని ఆనాడు పెద్దలు ఊరికే అనలేదు.ఒక సనామేత పుట్టింది అంటే దాని అర్థం పరమార్థం ఎంతో దాగి ఉంటుంది. ఇలా అనడానికి కారణాలు లేక పోలేదు. సమాజ విలువ, ప్రభుత్వ నిబంధనలు, చట్టం, ధర్మం, న్యాయం, నీతి లేని ఒకడు తన స్వార్ధ ప్రయోజనం కోసం రూపాయి సంపాదన కోసం ఉరికోక రూపాన్ని మారుస్తూ ఉత్తుత్తి మాటలు చెబుతూ ఈ ప్రకృతిలో పాడు పనులు చేసే వారితో జతకట్టి పోరంబోకు పనులు చేసేవారికి ఈ సామెత వర్తించక తప్పదు. ఇంతకీ ఎక్కడ జరిగిందయ్యా ఈ కథ ...ఈ కథకు ముగుంపు కోసం ఇంకెంత కాలం వేచి చూడాలి... ఇంకెంత మంది కూలిపోవాలి.... ఈ కలికాలంలో ఈ కల్తీ గాళ్ల కక్కుర్తికి.ఇంకెన్ని కొంపలు కూలిపోతాయో... ఈ కొట్టు...ఈ కోట ఎప్పుడు కూలిపోతుందో అప్పుడే పదుల కుటుంబాలు పరువుగా బ్రతుకు తాయని భవిష్యవాణి వినిపిస్తోందని బాధిత కుటుంబాలు బోరున విలపిస్తున్నాయి. అది కుగ్రామం. అక్కడ అన్నా దమ్ములకు తిండికి తిఖానా లేదు.అన్న ఒక బలాదూర్. తమ్ముడొక తాగుబోతు తిరుగుబోతు. ఈ క్రమంలో ఉన్న ఊరులో వీరి బ్రతుకు ...నరుడి బ్రతుకు నటన నాకెందుకు ఇక ఈ ఘటన అంటూ హైదరాబాద్ మకాం మార్చి అక్కడ ఎందరినో ఏమార్చి ఎన్నో లక్షల రూపాయలు ఎత్తుకు వచ్చి ఏ రూపమ్ ధరిస్తే ఎన్ని రూపాయలు, ఆ రూపాయి మాటున ఇంకెన్ని పాపాలు చేయచ్చని తమ్ముడు తట్టా బుట్టా సర్దుకుని ఓ సాయంత్రం ఓ అందమైన, పవిత్రమైన నగరంలో పాదం మోపాడు. అప్పటికే ఒక పాడు ప్రపంచంలో అడుగు పెట్టి తన పాటతో ఈ లోకాన్ని మెప్పించాలని తన పొట్టలోనిది కూడ తీసిపెట్టే ఒక జర్నలిస్టు..ఓ కళాకారుడు, ఓ గాయకుడితో పరిచయం చేసుకున్నాడు. అప్పటికే అనేక కష్ట నష్టాలు పడుతున్న ఈ యువకుడి అండతో అరేంగ్రట్రం చేసి ఓ కార్యక్రమం చేయాలని అంటే పాపం ఆ యువకుడు అన్ని తానై దగ్గరుండి చేసి పెట్టాక ఓ చెలిచెంతకు చేరాడు.ఆ చెలితో చర్చలు సాగిస్తూ ఓ ట్రస్ట్ పుట్టించాడు. ఆ ట్రస్ట్ కు అనేక దేశాల నుంచి కోటాను కోట్ల డాలర్లు వచ్చి పడతాయని ప్రచారం చేస్తూ పగటి వేషాలు వేస్తుంటే ఈ చెలి ఆహా నాకెంత అదృష్టమో వచ్చేనే అని అన్ని అర్పించి ఆడించి ,అల్లారు ముద్దుగా చూసుకుంటూ ఆ ఇల్లు ఈ ఇల్లు ఇది అని అన్ని చెప్పసాగింది.

ఆ వివరాలు తెలుసుకున్న ఇతగాడు ఆ ఇంటి మీద ఈ ఇంటిమీద వాడి కున్న లోపాన్ని కూడా మైమరిపిస్తూ మందు త్రాగుతూ మందు పోస్తూ మందిని కుడా గట్టుకుని ఒక నకిలీ సామ్రాజ్యాన్ని తయారుచేసుకుని ఎందరో తల్లుల తాళి బొట్టుకూడా తూఖం వేసుకుని థైటిక్కలాడటం మొదలు పెట్టాడు.ఈ చెలికి ఆసాంతం అనేక వింతలు చూపిస్తూ ఉంటే అప్సర థియేటర్ రోడ్డు కొట్టును కూడా తనఖా పెట్టి తప్పుడు పనులు చేస్తూ ఒక పెద్ద తప్పు చేసి ఒక తల్లి ని తల్లిని చేయబోయి ,ఇంకొక తల్లిని తల్లిని చేసి తాళి బొట్టుతో సహా తన్నుకు పోగా నీకు చైతన్యం తెస్తానని తప్పుల మీద తప్పులు చేస్తే చివరికి ఏ చెలి మొదట చేర దీసిందో ఆ చెలి దగ్గరుండి చికిత్స కోసం ఇంకొక ఈ చెలి చేతిలో చిక్కిన ఓ నిచ్చెలితో అంబులెన్స్ లో ఆసుపత్రిలో చేర్చిన ఆ భగవంతుడు ఇవన్నీ చూసి అచ్చర్యపోయి ఆయన దగ్గరకు తీసుకెళ్లి పోయాడు.ఇక ఇక్కడ నుంచి అసలు కథ మొదలై అనేక కుటుంబాలు రోడ్డున పడటానికి అప్సర థియేటర్ రోడ్డు కొట్టుకే కీలకమయ్యి కుట్రలు సాగుతున్నాయి ఇంకా... ఇలా జరుగుతున్న నేపథ్యంలో తమ్ముడి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని ఒక పూట కూడా ఉండటానికి ఓపది రూపాయిలు ఇచ్చి పాకలో ఉండలేని పనికిమాలిన బుద్ది గల వాడు ఈ ప్రపంచంలో కి అడుగు పెట్టాడు. తమ్ముడు తలదాచుకున్న చెల్లి ముసుగులో ఉన్న చెలితో అన్నీ చర్చిస్తూ అక్కడి నుంచి వచ్చి ఆ కొంపలో ఉంటూ అక్కడి నుంచి ఆ కొట్టు దగ్గరే ఉంటూ తమ్ముడు ఆశయాలను తీర్చడానికి వచ్చి నట్టు తీబి కబుర్లు చెబుతూ కుట్రల గురించి కొట్టు వేదికగా ఆలోచిస్తు కాలాన్ని వెళ్లబుచ్చుతూ ఉంటున్న నేపథ్యంలో ప్రకృతి అక్కలతో పోసుపోని కబుర్లు చెబుతూ ఓ పడి రూపాయాలు ఇవ్వంటూ నీకు నేనున్నానని ప్రోత్సహిస్తే ఓ ప్రకృతి అక్క పదవి పోయే పని తెచ్చుకుని పరువు పోగొట్టుకుని ఆవేదన చెందుతుంటే ఇంకా పాడు పనులు చేయమని ప్రోత్సహిస్తూ ఉన్నాడు ఈ పోరంబోకు తమ్ముడు. తలా పాపం తిలా పిరికెడు అన్న చందాన తమ్ముడి ట్రస్ట్ తనదే అంటూ తమ్ముడు లేకపోయిన (చనిపోయిన) బ్యాంక్ అధికారులను బురిడీ కొట్టిస్తూ బజారులో చందాల కోసం బ్రతుకుతూ తమ్ముడు ఫోన్ వాడుతూ తమ్ముడి ఫోనులో ఉన్న ఆడవారి అసభ్యకర ఫోటోలు అందరికి పంపుతూ తమ్ముడొక త్యాగదనుడని అన్నొక అపర దాన కర్ణుడని ఆర్భాటం చేస్తుంటే ఆర్బీఐ కూడా అనిల్ అంబానీ లకు కూడా ఇవ్వని అనుమతి ఈ అన్నయ్యకు ఇచ్చారా అని అనుమానం కలుగుతోంది. ఇవన్నీ ఒక్కొక్కటిగా బైటికి వస్తుం టే వీరి బ్రతుకులు ఎక్కడ బజారు పాలు అవుతాయని జీర్ణించుకోలేక జరిగిన కార్యక్ర మంలో దిగజారి మాట్లాడిన మాటలకు నా ఆశయం ఏమిటీ నేనేమిటని అక్కడనుంచి ఆటే వెళ్లిపోతే అబ్బాయి నేను రావడం కుదరదు అలాగే నేను ఇవ్వడం కుదరదని అని బాబాయ్ మొహం చాటేస్తే అండగా ఉన్న చెల్లి చెంతన లేకపోయే సరికి పిచ్చెక్కి పాడుకూతలు కూస్తే ఏమిరాఈ పోయే కాలం మంటూ ముక్కున వేలేసుకున్నారు అక్కడి వారు.ఇవన్నీ చేస్తూ పరువు పరువంటూ పరువుకే పరువు తీస్తున్న వీరి పాపం పండక పోదా ఈ కలికాలములోనని పలువురు ఆశతో ఎదురు చూస్తు న్నారు.
ఇదిపరువు కథలోని ఓ భాగం...సశేషం

## ప్రభుత్వ సేవల్లో 100 శాతం నాణ్యత, సంతృప్తి వ్యక్తం కావాలి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష చేశారు. వివిధ పథకాల అమల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ప్రతివారం నాలుగు శాఖలపై సమీక్ష చేస్తున్న సీఎం చంద్రబాబు...ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన రిపోర్టులపై సమీక్ష చేశారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని అదేశాలు ఇచ్చారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని, దీన్ని పూర్తిగా నివారించాల్సిందే అని సీఎం అన్నారు. మెరుగుపడ్డ ఆసుపత్రి సేవలుఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతంమంది ఉంటున్నారని సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్లు రాసిచ్చిన మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా..దీన్ని మరింత మెరుగుపరుచుకోవాలి సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు.చెత్త సేకరణఅదే విధంగా మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీ నుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశాలపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని..వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.రెవెన్యూ సేవలురెవెన్యూ సేవలకు సంబంధించి మీ పాసుపుస్తకం దరఖాస్తుపై రుసుము కాకుండా ఏవైనా అదనపు ఛార్జీలు తీసుకుంటున్నారా అన్న ప్రశ్నకు అవును అని 24.95 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి విచారణ కొరకు నోటీసు ఇచ్చారా అన్న ప్రశ్నకు ఇచ్చారు అని 40.61 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారా అన్న ప్రశ్నకు 63.33 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. అదే విధంగా మీ సర్వే దరఖాస్తుపై దరఖాస్తు రుసుము కాకుండా అదనపు ఛార్జీలు తీసుకున్నారా అన్న ప్రశ్నకు 22.04 శాతం మంది అవును అని, మీ భూమి సర్వే చేయుటకు మీకు విచారణ తేదీ, సమయం తెలుపుతూ నోటీసు జారీ చేశారా అన్న ప్రశ్నకు అవును అని 59.80 శాతం మంది, మీకు ఇచ్చిన నోటీసు ప్రకారం సర్వేయర్ మీ భూమిని సర్వే చేశారా అన్న ప్రశ్నకు అవును అని 56.51 శాతంమంది సమాధానం ఇచ్చారు. రెవెన్యూ సేవల్లో మార్పు కనిపించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుందని...ఆ మేరకు అధికారులు పనిచేయాలని సీఎం అన్నారు.భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలిదేవాలయాల్లో దర్శనం, వసతులు, పరిశుభ్రత, వంటి వివిధ అంశాలపై భక్తుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం తెలుసుకుంది. దర్శనం మీరు భావించిన సమయంలో జరిగిందా అన్న ప్రశ్నకు 70 శాతం మంది అవును అని, దేవాలయాల్లో మౌలిక వసుతుల, తాగునీరు, వాష్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, రవాణా సౌకర్యాలపై 63 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా అన్న ప్రశ్నకు 81 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడు తూ. ..దేవాలయాల్లో భక్తుల పట్ల మర్యాదగా, సౌమ్యంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. దేవాలయాల్లో దేవుని సేవకు వాలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని....క్యూలైన్ల నిర్వహణతో పాలు పలు సేవల్లో పనిచేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని...స్వచ్ఛందంగా వచ్చే వారిని సేవలకు ఉపయోగించుకోవాలని సూచించారు. దేవునిసేవలో పని చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తారు...వారికి సరైన శిక్షణ, అవగాహన కల్పించి దేవాలయ సేవలకు వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా పూజలు, జాతరలు జరుగుతాయని. ... వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సీఎం అన్నారు. జాతరలు, ఇతర వేడుకల సందర్భాల్లో అందరికీ వసతి ఇవ్వలేని సమయంలో టెంట్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్క్ ఫ్రం హోంపై సర్వేరాష్ట్రంలో వర్క్ ఫ్రం హోంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్క్ ఫ్రం హోంతో పాటు నైబర్ హుడ్ వర్కింగ్, కో వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇంటి నుంచే పని విధానంలో వసతులు, అవకాశాలు కల్పించడం, శిక్షణ అందించడం ద్వారా పెద్ద ఎత్తున అవకాశలు సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వర్క్ ఫ్రం హోంపై సర్వే నిర్వహిస్తున్నారు. 2.68 కోట్ల మందిని సర్వే చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు 82.06 లక్షల మందిని సర్వే చేశారు. వీరిలో 1.72 లక్షల మంది వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేస్తున్నట్లు వివరించారు. వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నా..తమకు తగిన అవకాశాలు లేవని...అటువంటి ఉపాధి కల్పిస్తే తాము కూడా వర్క్ ఫ్రం హోం విధానంలో పనిచేస్తామని 20.43 లక్షల మంది తెలిపారు. సర్వే చేసిన వారిలో ఇంటర్ కంటే తక్కువ చదివిన వారు 9.05 లక్షల మంది ఉండగా, డిప్లొమా, ఆపై చదువులు చదివిన వారు 10.73 లక్షల మంది ఉన్నారు. ఆయా గ్రామాల్లో వర్క్ ఫ్రం హోం సెంటర్లు, పని స్టేషన్ సెంటర్‌ల ఏర్పాటుకు ఉన్న భవనాల పైనా సర్వే నిర్వహిస్తున్నారు. విద్యార్హతలు ఉండి, పని చేసే సామర్థం ఉన్నవారికి ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా ఇంటి వద్ద నుంచి పనిచేసే అవకాశాలు కల్పించేందుకు ఆయా సంస్థలతో మాట్లాడాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం మనమిత్ర ద్వారా అందుతున్న వాట్సాప్ సర్వీసుల పైనా సీఎం సమీక్ష చేశారు. ప్రస్తుతం 200 రకాల సేవలు వాట్సాప్ ద్వారా అందుతున్నాయని అధికారులు వివరించారు. డిజిటల్ లిటరసీ ట్రైనింగ్ జరగాలని, అన్ని సేవలు ఆన్లైన్‌లో ఇస్తున్నారనే సమాచారం ప్రజలకు చేరాలని సీఎం అన్నారు. తద్వారా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని, అవినీతిని నివారించవచ్చని సీఎం అన్నారు. డ్రోన్ సేవలను విస్తృతంగా ఉపయోగించుకునే విధానంపైనా అధికారులు దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. పోలీసు విభాగంలో రాత్రి గస్తీ విధుల్లో సిబ్బందిని తగ్గించి డ్రోన్ ద్వారా పర్యవేక్షించే పరిస్థితి రావాలన్నారు. అదే విధంగా పారిశుధ్య పనుల్లో కూడా డ్రోన్ వాడకాన్ని మెరుగుపరచాలని సూచించారు. టెక్నాలజీ సాయంతో ఎఫెక్టివ్‌గా పనిచేసి మంచి ఫలితాలు సాధించే అవకాశాలు ఉన్నప్పుడు వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సీఎం అన్నారు.

## ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పు వెలువరించిన నల్గొండ కోర్టు

మొదటిపేజీ తరువాయి

కాగా, తీర్పు సమయంలో శిక్ష తగ్గించాలని ముద్దాయిలు న్యాయమూర్తిని వేడుకున్నారు. తాము పిల్లలు గలవాళ్లమని, ఈ కేసుతో తమకు సంబంధం లేదని అమృత బాబాయి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. తనకు ముగ్గురు పెళ్లికాని పిల్లలు ఉన్నారని జడ్జి దృష్టికి తీసుకెళ్లారు.

కాగా, ఈ కేసులో ఏ1గా ఉన్న మారుతిరావు (అమృత తండ్రి) 2020 మార్చిలో ఆత్మహత్య చేసుకున్నాడు.2018లో సెప్టెంబరు 14న మిర్యాలగూడలో ప్రణయ్ హత్య జరిగింది. తన కుమార్తెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న కసితో మారుతిరావు సుపారీ ఇచ్చి ప్రణయ్ ను హత్య చేయించాడు.కాగా , ఈ కేసు విచారణలో న్యాయస్థానం సమగ్రంగా వ్యవహరించింది. ప్రాసిక్యూషన్ తరపున 78 మంది సాక్షులను విచారించింది. వీరిలో 17 మంది సైంటిఫిక్ అధికారులు నిందితుల మొబైల్ ఫోన్లను విశ్లేషించి, నేరం జరిగిన తర్వాత, ముందు నిందితుల మధ్య సంబంధాలను నిర్ధారించారు. జ్యోతి హాస్పిటల్ వద్ద నమోదైన సీసీ కెమెరా దృశ్యాలు కేసులో కీలక ఆధారంగా మారాయి. అమృతవర్షిణి, ప్రణయ్ కుమార్ తల్లి ప్రేమలత ఇచ్చిన వాంగ్మూలం కూడా ఈ కేసులో కీలకంగా నిలిచింది.

నిందితుడు సుభాష్ కుమార్ శర్మను వారు గుర్తించడం కేసును ఛేదించడానికి ఉపయోగపడింది. కేసులో సహకరించిన దర్యాప్తు అధికారులు, సిబ్బందిని న్యాయస్థానం అభినందించింది. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు నిందితులకు బెయిల్ రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

దర్యాప్తు అధికారులు నిందితులు తలదాచుకున్న హోటల్స్, లాడ్జీలలోని రికార్డులను సేకరించారు. ప్రతి సాక్ష్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కోర్టుకు సమర్పించారు.

## ఎంఎల్‌ఏ కోటాలో ఎంఎల్సీ స్థానానికి నలుగురు కూటమి అభ్యర్థులు నామినేషన్ దాఖలు

మొదటిపేజీ తరువాయి

తుదుపరి బీజెపీ కి చెందిన సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తదుపరి ఈ నలుగురు అభ్యర్థులు తమ రెండో సెట్టు నామినేష్ పత్రాలను కూడా దాఖలు చేయడం జరిగింది. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి మరియు రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి వరుసగా తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆయా నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప భారత సంవిధానపు 173 (ఎ) పరచ్ఛేదము ప్రకారం ఒక్కొక్కరిచే ప్రతిజ్ఞ చేయించారు.ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బీద రవిచంద్రతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. నామినేషన్ దాఖలు చేసిన బి.టి.నాయుడు తోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరు కాగా, మరో అభ్యర్థి కావలి గ్రీష్మతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, శాసన సభ్యులు కె.లలిత కుమారి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పి. అనురాధ హాజరయ్యారు. కూటమిలోని బీజెపీకి చెందిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సోము వీర్రాజుతో పాటు రాష్ట్ర ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. సహాయ రిటర్నింగ్ అధికారులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.

## 12న 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైయస్ జగన్ యువత పోరు కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఫీజు రీఇంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వం దిగివచ్చేవరకూ పోరాడదాం.అన్ని జిల్లా కేంద్రాల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయా వర్గాల ప్రజలు సంయుక్తంగా ర్యాలీగా జిల్లా కలెక్టర్‌కు మెమోరాండంను సమర్పించాలి. ఇందుకు సంబంధించి యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి, రాష్ట్రంలోని 13 యూనివర్శిటీల నుంచి వీలైనంతమంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి, నేడు యూనివర్శిటీల లోపల లేదా బయట యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి వారందరికీ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను ఎలా నిర్వీర్యం చేసిందో వివరించాలి, వైయస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో విద్యా వ్యవస్థ ఎలా ఉంది, ఆ తర్వాత విద్యార్థి, యువత ఎలా నష్టపోయిందనే అంశాలు వారికి వివరించాలి.అనంతరం 12న జరిగే యువత పోరు నిరసన కార్యక్రమంలో అన్ని యూనివర్శిటీలు, కాలేజీల నుంచి విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి వారి డిమాండ్‌లు వినిపించాలి. ఈ నిరసన కార్యక్రమం విజయవంతమైనప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగి వారి సమస్యలు పరిష్కారమవుతాయి, కావున వైఎస్సార్‌సీపీ విద్యార్థి, యువజన విభాగాలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యువత పోరు కార్యక్రమం కూటమి ప్రభుత్వం చెంప చెల్లుమనిపించేలా ఉండాలి, విద్యార్థి, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ఇందుకు అవసరమైతే రాష్ట్రస్థాయి నాయకుల సహకారం కూడా అందుబాటులో ఉంటుందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి, యువజన విభాగాల నాయకులకు సూచించారు

అక్టోబర్,




ప్రజాభూమి

ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా


## అర్జీల పరిష్కార నాణ్యతలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

**- మండల, డివిజన్ స్థాయిలోనూ గ్రీవెన్స్ డేను సమర్థవంతంగా నిర్వహించండి**
**- గ్రీవెన్స్ ఆడిట్ ప్రక్రియ పక్కాగా జరగాలి**
**- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 152 అర్జీలు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీల పరిష్కార నాణ్యతలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులతో కలిసి ప్రజల నుంచి 152 అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 60, డీఆర్డీఏకు సంబంధించి 16, పోలీస్ శాఖకు 14, పురపాలక పట్టణాభివృద్ధి శాఖకు 13 అర్జీలు వచ్చాయి. పౌర సరఫరాలు, గృహ నిర్మాణం, సర్వే విభాగాలకు అయిదు చొప్పున అర్జీలు రాగా విద్య, పంచాయతీరాజ్ శాఖలకు నాలుగు చొప్పున వచ్చాయి. అదేవిధంగా వైద్య ఆరోగ్యం, బ్యాంకింగ్ సేవలు, సాంఘిక సంక్షేమానికి సంబంధించి మూడు చొప్పున అర్జీలు అందాయి. కళాశాల విద్య, ఆర్ అండ్ బీ, గ్రామీణ నీటి సరఫరాకు సంబంధించి రెండు చొప్పున అర్జీలు రాగా పశుసంవర్థక, ఏపీఈడబ్ల్యూఐడీసీ, జెడ్పీ సీఈవో, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, ఉపాధి కల్పన, అడవులు, భూగర్భ జలాలు, ఐసీడీఎస్, మైనారిటీ, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, ఖజానా విభాగాలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి, నాణ్యతా ప్రమాణాల మేరకు పరిష్కరించడం ప్రధానమని, అధికారులు అర్జీదారునితో నేరుగా మాట్లాడి, సమస్య పరిష్కారానికి కృషిచేయాలన్నారు. అర్జీల పరిష్కార నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారిస్తోందని, డివిజనల్, మండలస్థాయిలోనూ గ్రీవెన్స్‌డేను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయ్ పూలే నేటి తరానికి ఆదర్శవందమైన మహిళ: డా అడ్డాల



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

స్థానిక సన్ రైజ్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన సావిత్రి బాయ్ పూలే వర్ధంతి సంధర్భంగా ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ" సావిత్రి బాయ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో, 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించారని, ఆనాటి సమాజపు కట్టుబాట్లను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించి, 1848 మే 12 న దేశంలో బహుజనులకు మ్నెట్టమ్నెదటి పాఠశాల ప్రారంభించిన గొప్ప మహిళ అని,సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తప్పని ధీశాలి అని కొనియాడారు. 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా బిళ్ళను విడుదల చేసిందని. పూణే విశ్వవిద్యాలయానికి సావిత్రిబాయి పేరు పెట్టారని తెలిపారు.ప్లేగు వ్యాధి సోకిన దళిత చిన్నపిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడరని,చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకి సోకి మార్చి 10, 1897 లో స్వర్గస్థులైనారని తెలిపారు.డా బొండ సూర్యారావు మాట్లాడుతూ"సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని,నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారని, ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలనిపీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని తెలిపారు .ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు , ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఉపాధి హామి కూలీల వేతనాలు తక్షణమేచెల్లించాలి

**ఎండలు భగ భగ- మజ్జిగ, మంచినీరు లేక కూలీలు విలవిల**

**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

గ్రామీణ జాతీయ ఉపాధి పను అరకొరగా కల్పిస్తున్నారని చేసిన పనులకు జనవరి నెల నుండి వేతనాలు చెల్లించలేదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు తెలిపారు సోమవారం ఉదయం కాకినాడ రూరల్ తమ్మవరం, పండూరు పిఠాపురం మండలం నవ కొండవరం ఉపాధిహామి పనులు పరిశీలన కార్యక్రమం చేబట్టి ఉపాది హామీ కూలీలు సమస్యలు తెలుసుకుని వారి కూలీలు ఆవేదనను మధు మీడియాతో మాట్లాడారు.నిత్యావసరవస్తువుల ధరలు కూలీలు కొనుక్కుతినే పరిస్థితిలో లేవని దానికి తోడుగా చేసిన పనులకు నెలలు తరబడి వేతనాలు చెల్లించి పోతేఉపాదిహామీ కూలీలు పూట గడవని పరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ సీఎం ఉన్న నియోజకవర్గమని చూడకుండా అధికారులు ఉపాధి కూలీలు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పనిముట్లు మజ్జిగ మంచినీరు బరకాలతోనీడ సౌకర్యం ఇలాంటివి ఏమీ లేకుండా పనులు కల్పించడం చాలా బాధాకరమని వృద్ధులకి వికలాంగులకి పనిలేదని వీరికి పనికల్పించమంటేబెదిరింపు చర్యలు చేస్తున్నారని ఆయన అన్నారు 600రూపాయలువేతనం 200రోజులుపనిదినాలుకల్పించితక్షణమే ఉన్నత అధికారులు వీటి మీద దృష్టి పెట్టి ఈ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ అధ్యక్షులు సురేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాక రామకృష్ణ వాసంశెట్టి బాబురావు వాసించేటి మని చీకట్ల చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం..

**- తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించాం..**
**- ఇబ్బందులను అధిగమించి ప్రజలకు తాగునీటి సరఫరా చేసేలా చర్యలు..**
**- దాతల సహకారంతోనూ జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం.**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని.. తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేసి నీటి సరఫరాలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించి తాగునీటిని సరఫరా చేసేలా అధికారులను ఆదేశించడం జరిగిందని దాతల సహకారంతో జిల్లా వ్యాప్తంగా చల్లటి మజ్జిగ తాగునీటిని సరఫరా చేసేలా చలి వేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని లక్ష్మీశ తెలిపారు.వేసవిలో కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసే సంద ర్శకులు, అధికారులు, సిబ్బందికి దాహార్తిని తీర్చేందుకు ఆపద్బాంధవులు ట్రస్ట్ సహకారంతో కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ సరఫరా కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 286 గ్రామ పంచాయతీలు, 794 ఆవాసాల్లో 19 సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలు, 366 రక్షిత నీటి సరఫరా పథకాలు, 63 చిన్న రక్షిత నీటి సరఫరా పథకాలు, 439 డైరెక్ట్ పంపింగ్ పథకాలు, 7,917 చేతిపంపులు ఉన్నాయని.. వీటితో పాటు 44 ప్రభుత్వ, 594 ప్రయివేట్ ఆర్వో ప్లాంట్స్ ద్వారా త్రాగునీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. నీటి వనరులకు సంబంధించి ఫ్లషింగ్ లేదా పూడికతీత, బోరు బావులు, ఇతర బావులను లోతు చేయడం వంటి పనులను పూర్తిచేసి నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎద్దడి ఉన్న ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రజలకే కాదు.. పశుపక్ష్యాదులకూ కూడా తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్ల తదితర ప్రదేశాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని ఇందుకు అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. ప్రజలు ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో సిబ్బందికి అవగాహన కల్పించడంతో పాటు వడదెబ్బ బాధితులకు తక్షణ చికిత్స అందించేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ కార్యాల యాలు కూడా వేసవిని దృష్టిలో ఉంచుకొని తమ సిబ్బందితో పాటు బయటి నుంచి కార్యాలయాలకు వచ్చే సందర్శకుల కోసం తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకుం టున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మజ్జిగ సరఫరా కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహారావు, ఆపద్బాంధవులు ట్రస్ట్ చైర్మన్ కె. శ్రావణ్, డీఎంహెచ్వో డా. ఎం. సుహాసిని, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ధర్నా

**ఎన్నికల ముందు హామీలు, ఎన్నికల తర్వాత అరెస్టులా అని నినాదాలు**

**చట్ట ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని డిమాండ్**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



అంగన్వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని విజయవాడలో జరిగే శాంతియుత ధర్నాకు బయలుదేరిన అంగన్వాడీలను తుని, సామర్లకోట ప్రాంతాలలో పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కచేరిపేట సుందరయ్య భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి కాకినాడ కలెక్టరేట్ కి చేరుకుని ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, శంఖవరం రాజేశ్వరి, పిఠాపురం గంగాభవాని మాట్లాడుతూ,

చారిత్రక 42 రోజుల అంగన్వాడీల సమ్మె సందర్భంగా శిబిరాల వద్దకు వచ్చి కూటమి ప్రభుత్వం రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పది నెలలు గడుస్తున్నా జీతాలు పెంచకపోవడాన్ని అంగన్వాడీలు తప్పుపట్టారు. బ్రతికుండగా వేతనాలు పెంచకుండా, చనిపోయాక మట్టిఖర్చులు 20 వేలు ఇస్తామని అంగీకరించి, 15 వేలే చెల్లించేలా జీవో ఇచ్చినందుకు కూటమి నేతలు సిగ్గుపడాలన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు అంగన్వాడీలకు గ్రాడ్యుటి చట్టాన్ని అమలు చేయకుండా, రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించి చేతులు దులుపుకుంటామంటే ఒప్పుకునేదిలేదన్నారు. సెంటర్ అద్దెలు, వంట ఖర్చులు నెలల తరబడి బకాయిలు పెడితే ఇచ్చే 11 వేల వేతనం వీటికే సరిపోతుండగా, కుటుంబాలను ఎలా పోషించుకోవలని ప్రశ్నించారు. తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, మొబైల్ యాప్ పని భారాన్ని తగ్గించాలని, సుప్రీంకోర్టు చెప్పినట్లుగా గ్రాడ్యుటి చట్టాన్ని అమలు చేయాలని, మినిట్స్ లో అంగీకరించిన అంశాలన్నిటికీ జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, నగర కో కన్వీనర్ పలివేల వీరబాబు, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, అంగన్వాడీలు సత్యవతి, వీరవేణి, నారాయణమ్మ, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి అధికారులను అందలం ఎక్కించవద్దు

**- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్**



ప్రజాభూమి, కడప

వేంపల్లి గ్రామ పంచాయతీలో అవినీతి అధికారులను అందలం ఎక్కించవద్దని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు కడపలో జిల్లా పంచాయతి అధికారి రాజ్యలక్ష్మి ని కలిసి వినతి పత్రం అందజేశారుఅనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ 2019-2022 మధ్య కాలంలో జరిగిన పంచాయితీ కార్యాలయంలో ప్రజల వద్ద పన్నులు వసూలు చేసి ప్రభుత్వానికి జమ చేయకుండా తమ స్వంతానికి రూ.76 లక్షల రూపాయలు పై చిలుకు మొత్తాన్ని వాడుకున్నట్లు తెలిపారు. ఐతే వారి పై జిల్లా అధికారుల వద్ద విచారణ చేసి నివేదిక సమర్పించినా ఇంత వరకు చర్యలు తీసుకోలేదని అన్నారు. అదే విధంగా ఇక్కడ అవినీతి కి పాల్పడినాడనే నేపథ్యంలో జూనియర్ అసిస్టెంట్ ను డిప్యూటేషన్ మీద పోరుమామిళ్ల కు బదిలీ చేస్తే అక్కడ కూడా అవినీతి కి పాల్పడి తిరిగి వేంపల్లి కి వచ్చి ఇరవై నెలలుగా ఏపని చేయకుండా జీతం తీసుకుంటున్న అధికారి పై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అవినీతి ఆరోపణలు లేని సమర్ధవంతమైన అధికారులను గ్రామ పంచాయతీ లో నియమించి అభివృద్ధికి సహకరించాలని కోరగా అన్ని రకాలుగా పంచాయతీ అభివృద్దే ధ్యేయంగా పని చేసే వాళ్లనే నియమిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రా రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లో అన్నదానం

**ఈ వారం అన్న క్యాంటిన్ దాత నాలుగోసారి ఆర్థిక సహాయం అందించిన గండేపల్లి మండలం టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు**

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామానికి గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు నాలుగో సారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను పోతుల మోహన్ రావు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మా ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం రెడ్డి రామకృష్ణ, మారిశెట్టి రాధా, కంటిపూడి రామారావు, బద్ది సురేష్, సుబ్బయ్యమ్మపేట మాజీ సర్పంచ్ బోండా శ్రీను, దేగల సత్తిబాబు, గద్దె మారుతి, కోడూరి రమేష్, గారపాటి సత్తిబాబు, ఎండి కాజా, మారిశెట్టి గంగ తదితరులు పాల్గొన్నారు.

## ౨౦ ఏళ్లుగా సాగు చేసుకుంటున్న సీలింగ్ భూములపై పట్టాల మంజూరు చేయాలి

**- ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల**

ప్రజాభూమి, రాజమహేంద్రవరం,



20 ఏళ్లుగా తమ సాగులో ఉన్న సీలింగ్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని గోకవరం మండలం, శివరామపట్నం పేదలు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం, సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం %ూూ% కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ విషయాన్ని %=ఞూ% దృష్టికి తీసుకెల్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఏపీఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గోకవరం మండలం శివరామపట్నంలో భూమిలేని నిరుపేదలు శివరాం పట్నం గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 4/1,34/1,35/2ఎ,36/2 సీలింగ్ భూములను ఎత్తు పల్లాలు చదును చేసి గత 20 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆ భూములపై సాగుదారులకి పట్టాల మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ భూములపై భూస్వాములు చేస్తున్న కుట్రలను విరమించుకోవాలని హెచ్చరించారు.వారికి పట్టాలు లేక ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు పొందుకోలేకపోతున్నారన్నారు. ఈ సమస్యపై తక్షణం కలెక్టర్ గారు, ఆర్డీవో గారు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన సాగులో ఉన్న వారికి పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర నాయకులు కొండా దుర్గారావు, కే రామలింగేశ్వరరావు,పిడిఎస్యు ( వి) రాష్ట్ర నాయకులు కడితి సతీష్, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఏపీ ఆర్ సి ఎస్ డివిజన్ నాయకులు డి. సురేష్, ఎల్లే సత్తిబాబు, జాను పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు,తోలేటి లక్ష్మణ, కర్నూల్ జీవన్, జోకా పెద్ద, తోలేటి అర్జున్, తదితరులు నాయకత్వం వహించారు.

## మాతా శిశు సంరక్షణలో అంగన్వాడీ కేంద్రాలదే కీలక బాధ్యత
## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మాతా శిశు సంరక్షణలో అంగన్వాడి కేంద్రాలదే కీలక బాధ్యతని, అంగన్వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. బుట్టాయిగూడెంలోని సమగ్ర మాత, శిశు అభివృద్ధి సేవ పథక( ఐసిడిఎస్),(ప్రాజెక్టు కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే బాలరాజు ఆకస్మికంగా సందర్శించారు. ప్రాజెక్ట్ అధికారిణి ఇ.తులసిని ప్రాజెక్టు పరిధిలోని కేంద్రాల, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ, అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కేంద్రాల ద్వారా బాలింతలకు, చూలింతలకు శిశువులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య పటిష్టంగా అమలు జరగాలన్నారు. చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న విద్య, క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఏజెన్సీ ప్రాంతం నుండి నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లిన హిందువులు!
## జై శ్రీరామ్ అంటూ నిరసన!





ప్రజా భూమి, జీలుగుమిల్లి

విశ్వహిందూ పరిషత్ పిలుపుమేరకు ఏజెన్సీ ప్రాంతం నుండి హిందువులు ఏలూరు కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం, వేలూరుపాడు, కుకునూరు మండలాల నుండి హిందువులు నిరసన వ్యక్తం చేస్తూ తరలి వెళ్లారు. రాయచోటి గ్రామంలో కళ్యాణ అనంతరం ఉత్సవ ఊరేగింపులో హిందువులపై దాడి చేసి అక్రమ కేసులు బనాయించినందుకు నిరసనగా ఏలూరు తరలి వెళ్లారు. కూటమి ప్రభుత్వంలో ఉండి హిందువులపై దాడి జరిగిన పట్టించుకోకపోవడం పైన రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఏజెన్సీ ప్రాంతాల నుండి హిందువులు తరలి వెళ్లారు. దారి పొడవున జై శ్రీరామ్ నినాదాలతో నీరసం చేస్తూ వెళ్లారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, జిలిమిల్లి మండల గౌరవ అధ్యక్షులు బిజెపి కే ఎల్ ఎన్ ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, ప్రధాన కార్యదర్శులు పులగం ప్రసాద్ రెడ్డి, ఎన్ లక్ష్మణ్ బిజెపి మండల బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రామకృష్ణ, వీరంకి బాలు, అలవాల సోమిరెడ్డి, పి కోటిరెడ్డి,భీమిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, సుంకర సీతారామరాజు, రాచూరి ఏసుబాబు,తదితరులు తరలి వెళ్లారు.

## నిత్యఅన్నదానం పథకం నిమిత్తం రూ.2,00,115/-లు విరాళం.

ప్రజా భూమి భీమవరం



భీమవరం గునుపూడి లో వేంచేసి యున్న పంచారామక్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానం నందు నిర్వహించు చున్న నిత్య అన్నదానం ట్రస్టు నకు భీమవరం కాపరస్తులు అచ్చం గణపతి కృష్ణమూర్తి వీరి, కుమార్డు అచ్చం వెంకటేశ్వర రావు లు శాశ్వత నిత్యఅన్నదానం పథకం నిమిత్తం రూ.2,00,115/-లు విరాళంగా అందజేసినారు.

## అంగరంగ వైభవంగా వరసిద్ధి వినాయక ఎనిమిదవ వార్షికోత్సవం

ప్రజా భూమి, కామవరపుకోట



స్థానిక రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న వరసిద్ధి వినాయక స్వామి ఎనిమిదవ వార్షికోత్సవం అత్యంత వైభవ్వేతంగా సుదర్శన రామ దుర్గ చార్యులు, వెంకట సత్య శ్రీనివాస చార్యులు, ఆధ్వర్యంలో నిర్వహింప చేశారు. ఉదయం 8 గంటల నుండి స్వామివారికి పంచామృతం అభిషేకం, విశేష అలంకరణ, ప్రత్యేక హారతులు, అర్చనలు నిర్వహింప చేశారు. అనంతరం దశ సాహస సహస్ర బిళ్వ అర్చిన అనంతరం నీరాజనం మంత్రపుష్పాలు సమర్పించారు. మధ్యాహ్నం నుండి అఖండ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండలములోని పలు గ్రామాల నుండి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు.

## ఆర్టీసి బసుల్లో దివ్యాన్గులకు ప్రత్యేక సీటు కేటాయించాలి

ప్రజాభూమి,వి.ఆర్.పురం



మండలంలోని రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పాడేరు ఏపీఎస్ఆర్టీసీ డిపో సూపర్డెంట్ శ్రీనివాస్ కు బస్సుల్లో దివ్యగులకు ప్రత్యేక సీటు కేటాయించాలని వికలాంగుల క్లోర్డినేటర్ ఎన్ రవి సమస్యలతో కూడిన వినతపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎన్ రవి మాట్లాడుతూ దివ్యాంగులు బస్సులో ప్రయాణం చేసేటప్పుడు వారికి ప్రత్యేక సీటు కేటాయించకపోవడం వల్ల, నిల్చుని ప్రయాణం చేసే క్రమంలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందనీ, జనవరి 3, 2025 న పాడేరు కలెక్టర్ కు ప్రత్యేక సీటు కేటాయించాలని లెటర్ పెట్టడం జరిగిందనీ అన్నారు. ప్రతి బస్ లో దివ్యాంగులకు సీటు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇప్పటివరకు ఏ బస్సుల్లో కూడా దివ్యాధులకు మాత్రమే అని సీటు వెనకాల గాని సైడుకు గాని వ్రాయలేదు కాబట్టి, పాడేరు ఆర్టీసీ సూపర్డెంట్ శ్రీనివాస్ కు మెమోరం ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. తప్పకుండా మీకు కేటాయించిన సీట్లలో వెనక భాగంలో విండో సైడుకు వికలాంగులకు మాత్రమే అన్ని బోర్డు తప్పకుండా రాస్తామని చెప్పారు.అదేవిధంగా బస్సులో ప్రయాణం చేసే మామూలు వ్యక్తులు వికలాంగులకు సహకరించాలని, వారికి కేటాయించిన సీట్లలో వారిని కూర్చునే విధంగా సపోర్ట్ చేయాలని, దివ్యాంగులు కూడా కేటాయించిన సీట్లో కూర్చొని ప్రయాణం చేయాల్సిందిగా ఆయన పేర్కొన్నారు.

## నేడు పోలవరం నిర్వాసితుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మనమండలం లోని పోలవరం నిర్వాసితుల సమస్యలపై మరియు ప్రయారిటీ గ్రామాల నిర్వాసితుల జాబితా గందరగోళం పై మంగళవారము ఉదయం 10 గంటలకు రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం నందు అఖిలపక్ష సమావేశం నిర్వాసిత అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా, ఉద్యోగ, ఆదివాసి, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల పెద్దలు, గ్రామ పెద్దలు పిసా కమిటి అధ్యక్ష, ఉపాధ్యక్ష కార్యదర్శులు, స్వసంద సంస్థల ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రులు అందరు హాజరు కాగలరని ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ కోరారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజా భూమి, కామవరపుకోట





ఆటల పోటీలు వల్ల మానసిక ఉల్లాసంతో పాటు దేహదారి వృద్ధి చెందుతుందని తడికలపూడి ఎస్ఐ చెన్నారావు అన్నారు.ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో తడికలపూడి ఛాంపియన్స్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ 2025 లూర్దు మాత కొండ వద్ద ఉన్న గ్రౌండ్ నందు ఈరోజు ప్రారంభించారు. ఈరోజు నుండి ఎనిమిది రోజులు పాటు నిర్వహించే ఈ క్రికెట్ పార్లమెంటు నందు వివిధ గ్రామాల యువకులు టోర్నమెంట్లో పాల్గొనడం జరుగుతుంది ఈరోజు వీరి శెట్టి గూడెం జలప వారి గూడెం రెండు జట్లు మధ్య మ్యాచ్ ప్రారంభం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొంతు వెంకటేశ్వరరావు తడికలపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి చెన్నారావు జిల్లా పరిషత్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేళ మాటి నాగేశ్వరరావు, శ్రీ సాయి విద్యా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ బోయపాటి లక్ష్మి, బోళ్ల వీరబాబు, సాధనాల ప్రసాద్, మోటే పల్లి రామకృష్ణ,ఈడ నాగరాజు, బొంతు వెంకటేశ్వరరావు, కరుటూరి గంగాధర్ ప్రసాద్,మెరుగు సుందర్రావు, వంగ పండు శీను, ఫాదర్ దోమ తోటి నతానే లు, మామూడి తామస్ బోట్ల రాజు, బాలిన్న నాగరాజు,ఎస్ హరీష్ హరిబాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన తడికలపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి చెన్నారావు మాట్లాడుతూ యువకులు క్రీడల్లో పాల్గొనడం వలన మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయని నాకు కూడా క్రికెట్ ఆరడం అంటే ఎంతో ఇష్టమని నేను కూడా ఉద్యోగంలో బాధ్యతలు తీసుకోకముందు క్రికెట్ మ్యాచ్లు ఎక్కువగా ఆడేవాడినని గతంలో కూడా మండలంలో ఎన్నో టోర్నమెంట్ నిర్వహించారు.కానీ ఈసారి గ్రామంలో నిర్వహించే భారీ టోర్నమెంట్ ఇదేనని ఆయన అన్నారు. యువకులందరూ కూడా ఈ టోర్నమెంట్ లో పాల్గొని బాగా ఆడి మంచి ప్లేయర్స్ గా నిలవాలని ఇంకా ఎన్నో జాతీయ స్థాయి టోర్నమెంట్లో ఘనత సాధించాలని ఆయన కోరారు. ప్రతి వివిధ రకాల గేమ్స్ ఆట వలన ఆరోగ్యానికి ఎంతో ఆనందాన్ని చేకూరుస్తాయని అన్నారు. టోర్నమెంట్ టీం సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రామిక మహిళలుపై సిఐటియు నాయకులు పై పోలీసులు నిర్బంధాలు ఆపాలి

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



అంగన్వాడీల సమస్యలపై పోరాడుతున్న శ్రామిక మహిళలు, సిఐటియు నాయకులపై పోలీసులు నిర్బంధాల ఆపాలని, అంగన్వాడీ సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలను,సిఐటియు నేతల అక్రమ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం స్థానిక పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని 42 రోజులు పాటు సమ్మె చేస్తుండగా టీడీపీ నాయకులు సమ్మె శిబిరాలకు వచ్చి అంగన్వాడీలకు అనేక వాగ్దానాలు చేశారని, తెలుగుదేశంతో కూడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 9 నెలలుగా అనేక సార్లు వారిని కలిసి వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు కనీసం స్పందన లేదని అన్నారు. ఈ నేపథ్యంలో మార్చి 10 విజయవాడలో ధర్నాకు అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే, అంగన్వాడీలు ఎవరు పాల్గొకుండా అడుగడుగున అంగన్వాడీలను,సిఐటియు నాయకులను నిర్బంధాలకు గురి చేయడం దుర్మార్గం అని విమర్శించారు. అంగన్వాడీలు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రకటనలో హెచ్చరించారు.

## గిరిజన ఉద్యోగులను వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

### ఆదివాసి సంఘాల జెఏసి ధర్నా.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



కోట రామచంద్రపురం ఐటిడిఎ పరిధిలో గిరిజన ఉద్యోగులను వేధిస్తున్న అధికారులపై, నకిలీ ధృవపత్రాలతో ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయినిపై చర్యలకు డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కోట రామచంద్రపురం, ఐటిడిఎ వద్ద సోమవారం జరిగిన ఈ ధర్నాలో నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగం చేస్తున్న రాజానగరం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని హసావత్ వెంకమ్మను ఉద్యోగం నుండి తొలగించాలని, ఐటిడిఎ లో ఎస్టీ ఉద్యోగులను వేధిస్తున్న అవినీతి అధికారి పివిఎస్ నాయుడుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.ఈ రెండు ప్రధానమైన డిమాండ్లతో ఏలూరు జిల్లా ఆదివాసి సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్, ఆదివాసి సేన, ఆదివాసి కొండ రెడ్ల సంఘం, ఆదివాసి నిరుద్యోగుల సంఘం, ఆదివాసి యువజన సంఘం నాయకులు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ నకిలీ పత్రాలతో ప్రభుత్వాన్ని మోసగించి, ఉద్యోగం పొంది, ప్రస్తుతం రాజానగరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల యందు ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న హసావత్తు వెంకమ్మపై క్రిమినల్ కేసు నమోదు చేసి, అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలనీ, ఉద్యోగం నుంచి తొలగించి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి పొందిన జీతభత్యాల సొమ్మును రికవరీ చేయాలని అన్ని ఆదివాసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. హసావత్ వెంకమ్మ పై 2017 లోనే నకిలీ పత్రాల ద్వారా ఉద్యోగం పొందినట్టు ఆరోపణలు వచ్చినప్పటికీ, అవినీతిపరుడైన అప్పటి డిడి మల్లికార్జున్ రెడ్డి విచారణ నివేదికను తొక్కి పట్టి ఎటువంటి చర్యలు లేకుండా ఆమెకు సహకరించడం జరిగిందనీ, తదుపరి వచ్చిన డిడి పివియస్ నాయుడు కూడా ఎంక్వయిరీ ఫైల్ ను దాచిపెట్టి ఐఏఎస్ అధికారులైన పిఓలను తప్పు దోవ పట్టిస్తూ ఆమె చేసే అక్రమాలకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. గిరిజన సంక్షేమం కోసం నియమితులైన డిప్యూటీ డైరెక్టర్ (గిరిజన సంక్షేమం) పోస్టులోకి వచ్చే ప్రతి ఒక్క అధికారి గిరిజనులకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నకిలీ హెచ్ఎం వెంకమ్మతో పాటు అవినీతి అధికారులైన మల్లికార్జున రెడ్డి, పీవీఎస్ నాయుడు, సృజన, కిషోర్ లపై కూడా క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నాయకులు ప్రాజెక్ట్ అధికారి కేతావత్తు రాములు నాయక్ ను, అదే సమయంలో ఐటిడిఎ సందర్శనకు వచ్చిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజును కోరారు. ఆదివాసీ సంఘాల నేతలు, జేఏసీ నేతలు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే బాలరాజుకు అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ కొద్ది నెలల క్రితమే గిరిజన సంక్షేమ శాఖ డిడి పీవీఎస్ నాయుడును జిల్లా కలెక్టర్ కు సరెండర్ చేశామని, కొన్ని కారణాల వలన అది వాయిదా పడుతూ వచ్చిందని తెలిపారు. మరల ఇదే సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని, రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లి, చర్యలకు సిఫారసు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్, ఏలూరు జిల్లా ఆదివాసి ఐక్యకార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, ఆదివాసి జేఏసీ ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య ఆదివాసి సంక్షేమ పరిషత్తు డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు, బుట్టాయిగూడెం మండల అధ్యక్షుడు రవ్వ బసవరాజు, ప్రధాన కార్యదర్శి పొడియం కొవ్వాడయ్య, ఆదివాసి సేన జిల్లా కార్యదర్శి పంజా ప్రసాద్, ఆదివాసి కొండరెడ్ల సంఘం నాయకులు నడపాల సోమరాజు, పట్ల రమేష్ కుమార్ రెడ్డి ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోటం లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి సున్నం రవికుమార్, ఆదివాసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సోదెం నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి సరియం కనపరాజు ఆదివాసి సర్పంచులు బన్నె బుచ్చిరాజు, జోడే సత్య దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.

## భూదేవి పేటలోఘనంగా విశ్వచైతన్య వేదజ్ఞాన మహాలింగ ద్వితీయ వార్షికోత్సవం

### -భారీగా పాల్గొన్న భక్తులు

ప్రజాభూమి, వేలేరుపాడు





భూదేవిపేట గ్రామం లో విశ్వచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న అపర్ణాంబ సమేత గౌతమేశ్వర ఆలయం ప్రాంగణంలో ప్రతిష్టించబడిన విశ్వచైతన్య వేదజ్ఞాన మహాలింగ రెండవ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా, అన్నాభిషేకం పూలాభిషేకం కార్యక్రమాలు అర్చకులు భాస్కర్ శర్మ చేతుల మీదుగా ఘనంగా జరిగాయి. ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు, అన్నాభిషేకం ,పూలాభిషేకం కార్యక్రమాలలో పలు గ్రామాల నుండి భక్తులు విరివిగా పాల్గొన్నారు, పూజా కార్యక్రమాల అనంతరం ట్రస్ట్ వారు భక్తులకి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కావలికుంట్ల శబరిష్ , కమ్మచిచ్చు రామకృష్ణ,రమాదేవి దంపతులు విరాళం ఇచ్చారు. ఆలయ సంకల్పకర్త తుమ్మూరి నాగ మణి మాట్లాడుతూ, ప్రతి నెల మాస శివరాత్రి కళ్యాణం షష్టి కళ్యాణాలు జరుగుతున్నాయని కావున భక్తులు అందరూ కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలని కోరారు.

## చలో పిఠాపురం కి తరలి వెళ్లాలి
### జనసేన మండల అధ్యక్షుడు- రాము

ప్రజాభూమి, జీలుగుమిల్లి



చలో పిఠాపురం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో కూడా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు అని చెప్పారు. జీలుగుమిల్లి మండలంలోని 12 పంచాయతీల నుండి పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు, జనసేన పార్టీ అభిమానులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి :
## జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

ప్రజాభూమి కడప

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ఖాజీపేట నండిపాడుకు చెందిన లింగారెడ్డి రవనమ్మ ఎన్టీఆర్ వితంతు పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు. చింతకొమ్మదిన్నె మండలం అంగడి వీధికి చెందిన వి.ఆర్. శుభాషనమ్మ తన భర్త ఏపీఎస్ ఆర్టీసీ లో పని చేస్తూ 1999 సంవత్సరం మరణించారని, కారుణ్య నియామకం కింద పిల్లలకు ఉద్యోగం మంజూరు చేయాలని కోరారు. కాశీనాయన మండలం వారికుంట్ల గ్రామానికి చెందిన పి. నాగమ్మ సర్వే నెం. 140లో 0.40 సెంట్లు స్థలం కలదని, అందులో తన ఇంటి స్థలం కు సర్వే చేయించి హద్దులు చూపే వరకు పక్కవారు నిర్మాణం నిలుపుదల చేయించాలని అభ్యర్తించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, డీఆర్డీఏ, మెప్మా పిడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సీటు రాకపోవడంతో అసహనం మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా భూమి పిఠాపురం



పిఠాపురం నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ నియోజక వర్గ నాయకులు కార్యకర్తలతో పార్టీ కార్యాలయంలో సమావేశం సోమవారం నిర్వహించారు. టిడిపి జాతి నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తో మన ప్రయాణం 23 సంవత్సరాలుగా సాగుతుందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు కు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ఎవరి మీద ఈగను కూడా వాల్లనివ్వనని భరోసా ఇచ్చారు. .పిఠాపురంలో వర్మ, ఆయన భార్య, కుమారుడు తో టిడిపి నాయకులు, కార్యకర్తలు వారి కుటుంబాలు కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడానికి ఎంతో కృషి చేశారన్నారు. పార్టీ ఆదేశాలకు ఎప్పుడు కట్టుబడి ఉంటామని ఆయన తెలిపారు .తనకు పార్టీ మీద నమ్మకం ఉందని వర్మ చెప్పారు.

## సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు స్వాగతం పలికన జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం కాకినాడకు విచ్చేసిన భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వీ.రమణకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ జీ.బిందు మాధవ్, జిల్లా నాల్గోవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ నిరుపమ, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందించి సాదర స్వాగతం పలికారు. జస్టిస్ ఎన్.వీ.రమణ మంగళవారం ఉదయం 9 గంటలకు అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకొనున్నారు. అనంతరం ఆయన అక్కడి నుంచి తిరిగి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ కు పైనమవుతారు.

## మూడవ నేత్రంతో నేరాలు అదుపు చేసే దిశగా అడుగులు

### 13 డ్రోన్లు గాలిలోకి ఎగురవేసిన,కలెక్టర్, ఎస్పీ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ప్రస్తుత సమాజంలో పెరిగిపోతున్న నేరాల వ్యవస్థను అదుపు చేసే దిశగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్,జిల్లాపోలీస్ సూపర్డెంట్ జి బిందు మాధవ్, తో కలిసి డ్రోన్లు లో తర్ఫీదు పొందిన పోలీసులతో ప్రయోగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు నేరాలను అదుపు చేసేందుకు సాంకేతికతను ఉపయోగించుకుని నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిచ్చే విధంగా ఈ డ్రోన్లు ఉపయోగపడతాయని మొదటి విడతలో భాగంగా 13 డ్రోన్లను అన్ని స్టేషన్లకు ఇచ్చామని రానున్న కాలంలో మరిన్ని డ్రోన్లు కొనుగోలు చేసి నేరాలను అదుపు చేసేందుకు ఉపయోగించి నేరం చేయాలన్న ఆలోచన కూడా లేకుండా చేస్తామని అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కాలేజీలు వద్ద రేష్ డ్రైవింగ్ చేసిన ఈ డ్రోన్లతో కనిపెట్టి వారిపై కేసులు పెడతామని అన్నారు అనంతరం ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్కు ఒక డ్రోన్ చొప్పున వారికి అప్పగించారు.

## మారుమూల ప్రాంతాలకు కూడా ఆదర్శ విద్యా సేవలు

### ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు

### ఆదర్శలో కొత్త కొండబాబు చేతుల మీదుగా స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికెట్లు అందజేత

ప్రజా భూమి జగ్గంపేట



మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఫార్మసిస్టులు తన వృత్తిలో రాణించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటివంటి కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి ఆదర్శలో లైఫ్ స్టైల్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ఎంతో దిగ్విజంగా కొనసాగుతూ ఉన్నది. ఫిబ్రవరి 4న టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా స్కేల్ డెవలప్మెంట్ కోర్సులను ప్రారంభించిన సంగతి అందరికీ విధితమే. మొదటి, రెండు బ్యాచ్ లు ఆదర్శ లో ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. మొదటి బ్యాచ్ 92 శాతం, రెండో బ్యాచ్ 100% ఈ ట్రైనింగ్ లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందిని ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు తెలియచేశారు తెలియజేశారు. ఉత్తీర్ణత సాధించిన వారికి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆదర్శ విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత ఆశయాలను సాధించడం జరిగిందని, ఏజెన్సీ ముఖ ద్వారమైన కొత్తపల్లిలో మారుమూల పల్లెలకు విద్యా కేంద్రంగా కొత్తపల్లి నెలవైందని అన్నారు.. ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ కనకరాజు కృషితో సామాన్యులకు కూడా విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ రిటైల్ ఫార్మసిస్టులు ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ తమ సర్టిఫికెట్లను రెవెన్యూ చేసుకోవాలని, ఎప్పటికప్పుడు ట్రైనింగ్ తో ఆధునిక ప్రపంచంతో పోటీ పడాలని పిలుపునిచ్చారు. సెక్రటరీ నాగమణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటువంటి ట్రైనింగ్ ఇస్తున్న అతి తక్కువ కాలేజీల్లో ఆదర్శ కాలేజ్ అని, వైజరంగంలో ఫార్మసిస్ట్ గా ఆవశ్యకత ఎంతో ప్రధానమైన భూమికని ఇటువంటి కార్యక్రమాల్లో ఫార్మసిస్టులు యొక్క నైపుణ్యత ను ఇంకా పెంచుకొని ఫార్మసిస్ట్ రంగానికి వర్ణతస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఓ సి సుజిని, ట్రైనర్ ప్రేమ్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## విజన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

స్థానిక రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ఎంవిఎస్ఎల్ ప్రసూన మాట్లాడుతూ ఒకరికి సేవ చేయడం లేదా సహకరించడంలో ఉన్న సంతృప్తి కంటే ఎనలేనిది ఏదీ లేదని అన్నారు. దాన గుణమే శాశ్వతమని భగవంతునికి కూడా ఇష్టమైన కార్యమని అన్నారు. క్లబ్ కార్యదర్శి శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ తమ క్లబ్బు కోశాధికారి శ్రీవాణి సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా తమ క్లబ్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు చెందిన మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణలో కూడా తర్ఫీదు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి, అడబాల రత్న ప్రసాద్, ఉంగరాల వెంకటేశ్వరరావు ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు ,యస్ .శ్రీ నగేష్, జి. కృష్ణమోహన్, రేలంగి బాపిరాజు పాల్గొన్నారు.



## కాకినాడ సంత చెరువు పార్కులో సౌకర్యాలు కల్పించాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

స్థానిక సంత చెరువు పార్కులో సౌకర్యాలు కల్పించాలని బీజేపీ నేతలు కోరారు. ఈమెరకు కమిషనర్ భావన కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూకాకినాడ పూర్వపు పెద్దలు చుట్టుపక్కల ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని సంత చెరువు కట్టించినారు . తరువాత ప్రజా సంక్షేమం కొరకు పార్కు కింద అభివృద్ధి చేశారు అది ఎంతో ఉపయోగకరంగా ఉంది .27వ వార్డు నుండి 37 వ వార్డు వరకు ప్రజలు అందరూ ఆరోగ్యమే మహాభాగ్యం అని సంత చెరువు పార్కు కు వాకింగ్ చేయుటకు వస్తున్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ అయినప్పటికీ తగినంతగా పార్క్ అభివృద్ధి చెందలేదు. ఈ మధ్యకాలంలో పార్కులో మరమ్మత్తులు చేయకపోవటం వల్ల వాకింగ్ చేయుటకు ట్రాక్ పాడైనది మహిళలు వృద్ధులు పిల్లలు వాకింగ్ ట్రాక్ సమాంతరంగా లేకపోవడం వలన నడవడానికి ఇబ్బంది పడుతున్నారు .ముఖ్యంగా మహిళలు, వృద్ధులు నడిచేటప్పుడు పడిపోతున్నారు పార్కులో సరైన లైటింగ్ లేకపోవడంతో రాత్రులు అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నవి ,చెత్తాచెదారంతో దుర్వాసన రావడంవల్ల వాకింగ్ కి వచ్చే వారికి ఇబ్బందిగా పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం సంత చెరువు పార్క్ కి ఆనుకొని ఉన్న జ్యోతుల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ నిమిత్తం అక్కడున్న బాత్రూంలను తొలగించినారు కావున మరుగుదొడ్లు లేక వాకింగ్ కి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.



మహిళలు పార్కులో యోగా చేసుకొనుటకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు . కమిషనర్ ఒక్కసారి పార్కు సందర్శించి సరియైన పరిష్కార మార్గాలు చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాకినాడ సిటీ కన్వీనర్ ఇంజనీర్ గట్టి సత్యనారాయణ, డాక్టర్ వి వెంకటేశ్వరరావు, చెక్క రమేష్, చెల్లూరి సత్యనారాయణ, గ్రంధి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హోప్ హై ల్యాండ్ లో టూరిజంని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి..

### కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

హోప్ హైలాండ్ లో ఎకో టూరిజంని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎ.రవీంద్రనాథ్ రెడ్డి, పోర్టు అధికారి కెప్టెన్ ధర్మశాస్త్ర, అటవీ, పర్యాటక, మత్స్య, మెరైన్ పోలీస్ శాఖల అధికారులతో కలిసి హోప్ ఐలాండ్ లో పర్యటించారు. కాకినాడ సముద్ర తీరంలో ఉన్న రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం నుంచి హోప్ ఐలాండ్ కు చేరుకుని అక్కడి ప్రదేశాలను పరిశీలించారు. ఎకో



టూరిజంని అభివృద్ధికి అనువుగా ఉన్న పరిస్థితులు, హోప్ హైలాండ్ పరిధి, మడ అడవులు, వన్యప్రాణుల సంరక్షణ, సందర్శకులకు బోటింగ్ సౌకర్యం ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఆయా శాఖల అధికారులతో ఈ సందర్భంగా చర్చించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోప్ ఐలాండ్ ప్రాంతాన్ని పర్యాటక రంగానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి కె. కరుణాకర్ బాబు, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్ఎస్ఆర్.వరప్రసాద్, సెక్షన్ అధికారి ఎం. నాగార్జున, అసిస్టెంట్ టూరిజం అధికారి వి. త్రిమూర్తులు, వాటర్ ఫ్లీట్ అసిస్టెంట్ మేనేజర్ గంగా బాబు, పోర్ట్ సీఐ పీ.సునీల్ కుమార్, మెరైన్ ఎస్సై పీ.సురేష్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ కు 594 అర్జీలు..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రతివారం ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ పాడా పి.డి శ్రీధర్, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ



అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కొ గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 594 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు. ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరానికి కృషి చేయాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి ఘటనలో బాధ్యులను శిక్షించాలి: వి హెచ్, హిందూ సంఘాలు.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ :

అన్నమయ్య జిల్లా రాయచోటిలో మార్చి 4వ తేదీన వీరభద్రస్వామి ఉత్సవ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని వీహెచ్పి,ఆర్ఎస్సెస్ డిమాండ్ చేశాయి. స్థానిక బాలాజీ చెరువు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరిగింది. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కి వినతిపత్రం అందజేశారు. ఆర్.ఎస్.ఎస్.ప్రాంత సేవాప్రముఖ్ కేశవయ్య మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటిలో వీర భద్ర స్వామి ఆలయ పార్వేటి ఉత్సవంలో మార్చ్ 4 వతేదీన హిందువులపై ముస్లిం ల దాడి చేస్తే పోలీసులు హిందువులను దోషులుగా చిత్రీకరించి కేసులు బనాయించి లాఠీ ఛార్జ్ చేయడం అమానుషమన్నారు. బి.జే.పి.జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు మాట్లాడుతూ హిందువులపై పోలీసుల పక్షపాత వైఖరిని ఖండించారు .విశ్వహిందూ పరిషత్ ప్రాంత దర్మాచార్య ప్రముఖ్ శ్రీ బిక్కిన రాజు మాట్లాడుతూ పోలీసులు పక్షపాత వైఖరితో హిందువులపై కేసులు బనాయించడం పెడన,వి.కోట గ్రామాలలో కూడా హిందువులపై అక్రమ కేసులు బనాయించి



మానసిక అశాంతిని కల్గించడం క్షమించరాని తప్పు అన్నారు. దోషులను శిక్షించి నిర్దోషులు ని విడిచిపెట్టాలని అన్నారు. కార్యక్రమంలోఆర్ ఎస్.ఎస్.నగర సంఘ్ చాలక్ ఆదిత్య శర్మ, బిజెపి మాలకొండయ్య,పైడ కృష్ణ మోహన్, గట్టి సత్యనారాయణ, తుమ్మలపద్మజ, మాట్లాడారు. గిసాల శ్రీనివాసరావు, చొడిశెట్టి రమేష్ బాబు, పైడ రవీంద్ర,వెంకట్ కే.అప్పాజీ, చెక్క రమేష్, గూటూరు పద్మ,కమల, ఉమామహేశ్వరి,వి. హెచ్.పి కార్యకర్తలు , వివిధ క్షేత్రాల కార్యకర్తలు జిల్లా లోని వివిధ హిందూసంఘాల ప్రతినిధులు , హిందువులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఇద్దరు నిందితులు అరెస్టు: ఆరున్నర లక్షలకు పైగా విలువైన సొత్తు స్వాధీనం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారు మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించిన 78 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక హీరో సిడి డీలక్స్ మోటార్ సైకిల్తో పాటు సుమారు ఆరున్నర లక్షలు విలువ చేసే చోరీ సొత్తును కాకినాడ ఇంద్రపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీకి సంబంధించిన ఘటనపై కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్ సోమవారం ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో విలేకరులతో సమావేశం నిర్వహించి సంబదిత వివరాలను వెల్లడించారు.



కాకినాడ రూరల్ తూరంగి సత్య దేవ నగర్ ప్రాంతానికి చెందిన గంపల సతీష్, కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన పట్టిం వరప్రసాద్ అనే ఇద్దరు అనుమానితుల్ని అదుపులో తీసుకొని విచారించగా వారు ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో రెండు దొంగతనాలు కేసుల్లోనూ, కరప, కాకినాడ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో జరిగిన దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నట్టు వెల్లడైందన్నారు. వీరిని కాకినాడ రూరల్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న బంగారు గొలుసు దొంగతనాలు, మెడలో బంగారు గొలుసులను దొంగిలించే వారిని పట్టుకునే చర్యలో భాగంగా చేస్తున్న తనిఖీల్లో సోమవారం ఉదయం కాకినాడ రూరల్ మండలంలోని ఇంద్రపాలెం గ్రామంలో ఉన్న ముసలమ్మ తల్లి గుడికి సమీపంలో ఇంద్రపాలెం ఎస్సై ఎం వీరబాబు వారి సిబ్బంది సహకారంతో వీరిని పట్టుకున్నామన్నారు. వారిని అదుపులో తీసుకొని పలు ప్రశ్నలు సంధించగా జరిగిన విషయాలను వారు చేసిన దొంగతనాలను బహిర్గత పరిచారని కాకినాడ డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ చెప్పారు. నిందితులు గంపల సతీష్, పట్టెం వరప్రసాద్లను కోర్టులో హాజరు పరచగా వారికి రిమాండ్ విధించినట్లు డిఎస్పి వెల్లడించారు. విలేకరుల సమావేశంలో కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్యకృష్ణ, కాకినాడ క్రైమ్ సీఐ వి కృష్ణ, ఇంద్రపాలెం ఎస్సై ఎం వీరబాబు, ఏఎస్ఐలు గోవిందు, పుల్లయ్య, పీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల స్వామి కళ్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించిన రాజ కుటుంబీకులు ఎస్వీఎస్ అప్పలరాజు నాగలక్ష్మి దంపతులు

ప్రజా భూమి జగ్గంపేట





స్థానిక సంత మార్కెట్ సెంటర్ లో గల విష్ణు ఆలయం లో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి పూర్వం నుండి రాజ కుటుంబీకులు పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ అందులో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మాజీ ఎంపీపీ ఎస్వీఎస్ నాగలక్ష్మి దంపతులు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పించారు. ఉదయం శ్రీ రమ సత్యనారాయణ స్వామి వారి కళ్యాణం తో ప్రారంభమై నీరాజనం మంత్రపుష్పాలు, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, వాస్తు పూజ, ధ్వజారోహణ, రాత్రి 9 గంటలకు అంగరంగ వైభవంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) దాట్ల సురేష్ రాజు, పిటి ప్రసాద్, మానేపల్లి సాయి, గెద్దమూరి బాబ్జి, పత్రి భీమేశ్వరరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం

## మన బీచ్ మ బాధ్యత:డాక్టర్ చప్పిడి బీచ్ ను పరిశుభ్రంగా ఉంచండి చేయూత రవి.




ప్రజాభూమి, రామచంద్రపురం

పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాకినాడ బీచ్ క్లీనింగ్ ప్రోగ్రాం చేయూత స్వచ్ఛంద సంస్థ మరియు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ రైన్బో మరియు హెూప్ ఫర్ చేంజ్ మరియు పలు స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ మరియు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీచ్ ని పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ గాని మరిఏ విధమైన వ్యర్థాలను బీచ్ లో డైరెక్టా పరవేయకుండా వీలైనంత వరకు సంచులు తెచ్చుకోవటం గాని లేకపోతే దగ్గరలో ఉన్న డస్ట్ బిన్లలో వేయాలని ఇందుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ ఆయన సందర్భంగా కోరారు. చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రవి మాట్లాడుతూ ఏళ్ళ తరబడి ఈ బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ అనేది చేస్తున్నామని ప్రస్తుతం నెల రోజుల నుంచి జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం ఈ ప్రోగ్రాం పలు స్వచ్ఛందసంస్థలతో కలిసి నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా బీచ్ ను ప్రతి ఒక్కరు అందంగా ఉంచడానికి సహకరించాలని కోరారు డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ సిటీ ఎమ్మెల్యే కొండబాబు మన బీచ్ ని అభివృద్ధి చేయడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని త్వరలోనే బీచ్ ని అతి సుందరంగా తీర్చిదిద్దటంలో కూటమి ప్రభుత్వం సహకరిస్తుంది న్నారు .కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ మరియు హెూపర్ చేంజ్ సంస్థ నిర్వాహకులు లక్ష్మీ నాగేంద్ర నవసేన నిర్వాహకురాలు డాక్టర్ ఫరా కౌశల్ అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ రెయిన్బో అధ్యక్షురాలు బాల త్రిపుర సుందరి లహరి ప్రమీల దుర్గాప్రసాద్ నారాయణమూర్తి మిత్ర బృందం సుమారు 40 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## గర్భిణీలు రక్తహీనత లేకుండా జాగ్రత్తలు పాటించాలి...! డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు

ప్రజాభూమి, కాజులూరు.




గర్భిణీ స్త్రీలు రక్తహీనత లేకుండా జాగ్రత్తలు పాటించాలని ఐరన్ పుష్క లంగా ఉండే కాయగూరలు ,పళ్ళు విరివిగా తీసుకుని ప్రతీ రోజూ బెల్లం వేరుశనగలతో చేసిన అచ్చులు , గుడ్లు తక్కువ మోతాదులో మాంసం తదితర ఆహార పదార్థాలు తీసుకోవాలని అలియాన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల కార్యక్రమంలో భాగంగా అలయన్స్ క్లబ్ కాకినాడ శ్రీ పద్మ రామ్ క్లబ్ అధ్యక్షులు పెంకి శివకుమార్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్స్ గవర్నర్ అలై వనము శ్రీనివాసరావు ఉప గవర్నర్ పెంకే గోవిందరాజు క్లబ్ ట్రెజర్ వి ప్రసాద్ కార్యదర్శి వీరభద్రరావు తెలుగుదేశం పార్టీ కరప మండల అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు వైద్యాధికారి డాక్టర్ యాంజీ లీనా హెల్త్ సూపర్వైజర్లు రాజగోపాల్ మరియు సత్యనారాయణమ్మ టెక్నీషియన్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కార్యక్రమం సమర్థవంతంగా అమలు కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



మండల స్థాయిలో పచరజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. అమలాపురం కలెక్టర్ కార్యాలయం లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమాన్ని అధికారులతో నిర్వహించారు . అర్జీలు రీ ఒపెన్ కాకుండాపరిష్కారం చూపాలని అందిన అర్జీలను గడువు లోగా పరిష్కరించాలన్నారు. పనితీరు పట్ల అర్జీదారులకు విశ్వసనీయత పెంపొందించాలన్నారు. అందజేసిన ప్రతీ ధరఖాస్తుపై చర్యలు తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు జిల్లావైద్యాధికారి ఎం దుర్గారావు దొర డి సిహెచ్ఎస్ కార్తీక్ డిపిఒ శాంత లక్ష్మి ఆర్ డబ్ల్యు ఎస్ ఎ స్ సి సిహె చ్ ఎస్ వి కృష్ణా రెడ్డి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు .

## మీకోసంలో పది దరఖాస్తులు: ఆర్డీవో అఖిల

ప్రజాభూమి, రామచంద్రాపురం.



రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 10 అర్జీలు వచ్చినట్లు. ఆర్డీవో దేవరకొండ అఖిల తెలిపారు.ఇందంలో ఆక్రమణలు తొలగించాలని ఐదు దరఖాస్తులు, 22ఎ నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని ఒకటి, గతంలో నిర్వహించిన రీ –సర్వే నందు భూమి తక్కువగా చూపించారని మరోక దరఖాస్తు, పాస్ పుస్తకము ఇప్పించాలని ఇంకొకటి, ధరఖాస్తుదారుని భూమి రికార్డులు మార్పులు జరగకుండా చూపించాలని మరోకటి, శ్రీదేవి మత్స్యకార సంఘం పసలపూడి వారికి పంచాయితీ ద్వారా రావలసిన లీజు ఇప్పించాలని కోరుతూఒకటి మొత్తం 10 దరఖాస్తులు ధరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

## యండమూరి వైష్ణవి సూర్యని సత్కరించిన సిటీ ఎమ్మెల్యే

(పెన్‌పోరాటం) రాజమహేంద్రవరం,



గర్ల్స్ టేబుల్ టెన్నిస్ లో ఇంటర్నేషనల్ ఈవెంట్ కి ఎంపికైన రాజమండ్రికి చెందిన యండమూరి వైష్ణవి సూర్యని ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ రవి నాయుడు కి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెను సత్కరించి ఆమెకి ఆర్థికంగా అండగా నిలవాలని, క్రీడారంగంలో ఆమె ఎదుగుదలకు తోడ్పడాలని కోరడం జరిగింది.

## వేగ వంతమైన ట్రాకింగ్ కోసం ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూపు ఏర్పాటు

### జె సి టి నిశాంతి

ప్రజాభూమి,అమలాపురం



రాష్ట్రంలో కీలక ప్రాజెక్టుల కల్పనకు సంబంధించి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను పర్యవేక్షించడం, సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయడం, అనుమతులు క్లియరెన్స్‌ల వేగవంతమైన ట్రాకింగ్ కోసం ముఖ్యమంత్రి అధ్యక్షతన ప్రభుత్వం స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ ని ఏర్పాటు చేసిందని అంబెద్కర్ కోనసీమజిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి తెలిపారు. సోమవారం అమరావతి నుండి రాష్ట్ర ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూపు పోర్టల్ పై శిక్షణ కార్యక్రమాన్ని సాంకేతిక నిపుణులు రోహన్ 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లా డుతూ మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పర్యవేక్షించడం, సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేసి అను మతులు, క్లియరెన్స్‌ల వేగవంతమైన ట్రాకింగ్ కోసంముఖ్య మంత్రి అధ్యక్షతన ప్రభుత్వం స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ ని ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలకు నోడల్ అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ను నియమించడం జరిగిం దన్నారు. ఐటీ అధికారిగా జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ ను నియమిం చినట్లు తెలిపారు. ప్రాజెక్టుల ఏర్పాటు, వాటి పర్యవేక్షణ తోపాటు ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రత్యేకంగా స్టేట్ ప్రాజెక్టు మోనిటరింగ్ గ్రూప్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింద న్నారు. పర్యవేక్షణ గ్రూపునకు ముఖ్యమంత్రి చైర్మన్ గా వ్యవహరిస్తారని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వైస్ చైర్మన్, ఇంధనం, పరిశ్రమలు, ఆర్ అండ్ బీ, టూరిజం, విద్య, మున్సిపల్, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శులతోసీఈవోలు మెంబర్లుగా వ్యవహరిస్తారన్నారు. సాధారణ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్వీనరుగా ఉంటారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణలో కీలకమైన పాత్ర ఈ గ్రూపు పోషించనున్నట్లు తెలిపారు. ఎక్కువ విలువైన పెట్టుబ డులను ఈ గ్రూపు పర్యవేక్షిస్తుందన్నారు. ప్రాజెక్టుల పనులు వేగవంతం చేస్తూ సమస్యలు సులభంగా పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి ఎల్ ఎన్ రాజకుమారి సాంకేతిక నిపుణులు సు విజయ్, ఉప తాసిల్దార్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామంలో సావిత్రి భాయి పూలే 128 వర్ధంతిలో నివాళులు

ప్రజాభూమి రామచంద్రపురం.



భారతజాతి చరిత్రలో గర్వించదగ్గ స్త్రీవాద కలికితురాయి, అంటరాని కులాలను, మహిళలను అతి దుర్మార్గంగా హింసించిన ఆనాటి గంజాయి వనంలాంటి సమాజంలో మహిళా రక్షణకు, వారి అభ్యుదయానికి తులసి మొక్కలా ఉదయించిన మహెూన్నత వ్యక్తి సావిత్రీబాయిపూలే అని నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. సావిత్రీబాయి పూలే 128 వర్ధంతి సందర్భంగా ద్రాక్షారామ మసీదు సెంటర్ లో ఉన్న పూలే దంపతులు విగ్రహాలుకు ప్రజా సంఘాలు నాయకులు కొల్లపు కామేశ్వరరావు, పడిదడకల బీమ శంకరం, గారోజు సూరిబాబు, వేమవరపు రాంబాబు, పోతాబత్తుల విజయ్ కుమార్, గంపల సోమరాజు పూలమాలలు వేసి నివాళులలు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ మన దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న సమయంలో సమాజంలోని స్త్రీలను అణచివేస్తున్న కాలంలో మహిళా అభ్యుదయానికి సావిత్రీబాయి పూలే మనస్సు లో భావాగ్ని రగిలింది. సమాజంలో అగ్రవర్ణాల ప్రజలకు మాత్రమే అందుబాటులో ఉన్న విద్యను సమాజంలో అట్టడుగువర్గాల వారికి ముఖ్యంగా స్త్రీలకు అందించాలనే సంకల్పంతో పూణే లోని బైడవాడ లో జనవరి 14వ తేదీ 1848 సంవత్సరంలో పాఠశాల ప్రారంభించింది. అటువంటి సమాజ స్త్రీ కి కేంద్ర ప్రభుత్వం తక్షణం అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం భారతరత్న ఇవ్వాలని ప్లకార్డులతో నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టగల్ల భీమ శంకరం, సూదంశెట్టి గంగాధర్, బిళ్ళకుర్తి స్వామి, మేడిశెట్టి శ్రీనివాస్, షేక్ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు పోరుకు సిద్ధం కావాలి.పార్టీ శ్రేణులతో పోస్టర్లు విడుదల.:వైసీపీ ఇన్చార్జ్ సూర్యప్రకాశ్.

ప్రజాభూమి, రామచంద్రపురం.




ఈనెల 12వ తేది బుధవారం జరగనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవంతో పాటు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఫీజు ఫోరు కార్యక్రమాని నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి, కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్ పిలుపు నిచ్చారు.సోమవారం రామచంద్ర పురం పట్టణ పార్టీ కార్యాలయంలోనియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సూర్య ప్రకాష్ ఇక్కడకు హాజరైన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఫీజు ఫోరుకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు.అలాగే కార్యక్రమానికి కాజులూరు, గంగవరం, రామచంద్రపురం మండలాలతోపాటు టౌన్, కు చెందిన వైయస్ఆర్ సిపి మండల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ విభాగ అధ్యక్షులు, అనుబంధ విభాగ మండల అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఈసందర్భంగా సూర్య ప్రకాష్ కోరారు.

## ఆడుదాం ఆంధ్ర అవినీతిపై ఎంక్వైరీ కమిటీ వేయాలి

**- రూ.120 కోట్ల ప్రజా ధనం కొల్లగొట్టినవారిపై వైసీపీవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

(పెన్‌పోరాటం) రాజమహేంద్రవరం,



గత వైసీపీ పాలనలో ఆడుదాం ఆంధ్ర అంటూ రూ.120 కోట్ల అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర అవినీతిపై ఎంక్వైరీ కమిటీ వేస్తే అసలు దోషులు ఎవరనేది నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని అన్నారు.గత ఎన్నికల ముందు వైసీపీ అధ్యక్షుడు,అప్పటి సీఎం జగన్ ఆడుదాం ఆంధ్ర అంటూ యువత జీవితాలతో చక్కగా ఆడుకున్నారని విమర్శించారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో రూ120 కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు. అప్పటి క్రీడల మంత్రి,ఆర్.కె.రోజా,శాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డి, తాడేపల్లి పెద్దలు కలిసి కోట్లు కొల్లగొట్టారని ధ్వజమెత్తారు.120 మందిని బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించారని, అసలు వారెవరు, ఎక్కడుంటారు, వారిపై వైసీపీ నేతలకు అంత ప్రేమ ఎందుకు, పారితోషికం ఎంత ఇచ్చారనేది కూడా తెల్చలని డిమాండ్ చేశారు. స్పోర్ట్సు కిట్లు ఎన్ని కొన్నారు, అవి ఎక్కడ ఉన్నాయి, పేమెంటు ఎంత చేశారు? ఆ కిట్లు ఏమయ్యాయి అనేది కూడా నిగ్గు తేల్చాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ క్రీడల మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో ప్రజల సొమ్ము ను కొల్లగొట్టిన వారందరిని వదిలి కూడదని అందుకే ఎంక్వైరీ కమిటీ వేస్తే అన్ని తెలుతాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు.

## నడకుదురురామలింగేశ్వర కాలనీ లో వెలిసిన శ్రీ విజయ గణపతి స్వామి ఘనంగా ఐదవ వార్షికోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




హిందూ ధర్మం విశ్వవ్యాప్తికై విశేష పూజలు, నడకుదురు రామలింగేశ్వర కాలనీలో వెలసిన శ్రీ విజయ గణపతి స్వామి వారి ఐదవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ తిపర్న మాణిక్యాలరావు జ్ఞాపకార్థం అతని కుమార్తె మరియు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు అయిన టి. ఆదిలక్ష్మి,రామలక్ష్మి, సూర్యప్రకాశరావులు కుటుంబం అంతా కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వారందరికీ భోజనాలు ఏర్పాటు చేసి స్వామివారికి విశేష పూజలు చేశారు.గొట్టిముక్కల సుందర విశ్వేశ్వరరావు పూజారిచే పిల్లలు చే నృత్య కార్యక్రమాలు, పెద్దలచే ఊరేగింపులు అభిషేకాలు, అర్చనలు,భజన కార్యక్రమం చేయించారు. యంగ్ మైండ్స్ రేపటి కోసం ఫౌండర్ వాకాడ వెంకటరమణ చిన్న మాస్టారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హిందువులు అంతా బంధువులుగా మెలగాలని చెప్పారు. ఈ సందర్భంగా టి ఆదిలక్ష్మి,ని సత్కరించారు. ఈ సందర్భంగా టి ఆదిలక్ష్మి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తమ నాన్న పేర మీద ఆయన గుర్తుగా ఈ పూజా కార్యక్రమాలు చేయిస్తున్నామని, హిందూ ధర్మం విశ్వవ్యాప్తికై ఇటువంటి కార్యక్రమాలు అందరూ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అచ్చిరెడ్డి, శ్రీమన్నారాయణ, చాగంటి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఇతర పేదల ఇళ్ల స్థలాలు కబ్జా చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### - ఏపీ ఆర్ సి ఎస్ డిమాండ్

ప్రజాభూమి, రాజమహేంద్రవరం,




ప్రభుత్వం తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలను కబ్జా చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుని, తమ ఇళ్ల స్థలాలను తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం కలెక్టర్ ఆఫీస్ వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమానికి జనసేన మండల ఉపాధ్యక్షులు గంగాధర్, బీసీ సంఘం అధ్యక్షులు అనుసూరి అరుణ్ కుమార్ లు పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ ధర్నాను ఉద్దేశించి ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు మాట్లాడుతూ రంగంపేట మండలం ఈలకొలను గ్రామంలో ప్రభుత్వం దళిత ఇతర పేదలకు సర్వే నంబరు 12లో ఇళ్ల స్థలాలు కేటాయించారని, సుమారు 15 మందికి ఇచ్చిన ఇళ్ల స్థలాలను కురుకూరి శ్రీను తండ్రి మరిడియా, కురుకూరు దుర్గాప్రసాద్ తండ్రి మరిడియా, కురుకురు శ్రీనివాస్ తండ్రి చంద్రబాబు లు అధికార పార్టీ అండదండలతో అధికారులను మేనేజ్ చేసుకుని అక్రమంగా ఆక్రమించుకున్నారన్నారు. ఆ స్థలాలలో మట్టితో మేరక చేయించి, చుట్టూ కంచే వేసి కబ్జా చేశారన్నారు. గత నెల 24వ తేదీన బాధితులు ధర్నాకు ఉపక్రమించగా, సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటికీ అధికారులు సమస్య పరిష్కరించలేదన్నారు. రంగంపేట మండల అధికారులు భూకబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. దళితుల ఇతర పేదల స్థలాలను ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టకుండా నోటీసులతో కాలియా పని చేస్తున్నారని ఆరోపించారు. పైగా మీరు ఆ స్థలాల్లో ఇల్లు ఎందుకు కట్టుకోలేదని లబ్ధిదారులను వేధిస్తున్నారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ గారు ఈ విషయంపై విచారణ చేపట్టి కబ్జాదారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుని సర్వే చేయించి స్థలాలు విభజించి పేదల భూములు పేదలకు పంచాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, నాయకులు రామలింగేశ్వరరావు, ఎల్లే సత్తిబాబు, పిడిఎస్యు (వి) రాష్ట్ర నాయకులు కడితే సతీష్, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, పారిశుద్ధ్య కార్మికుల సమైక్య కన్వీనర్ ర్ బొత్స యేసు,జాను పి ఆర్ సి ఎస్ నాయకులు తానికి అంకుశం, ఉప్పులూరి శ్రీనివాస్, కురుకూరి మంగాదేవి, అనసూయ తులసి, కమల రమణ, సంగీత వరలక్ష్మి, తదితరులు నాయకత్వం వహించారు.

ప్రజాభూమి



# నేడు వాగ్దేవి కళాశాలకు డాక్టర్ ఖాదర్ వలి రాక

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



మండలంలోని నరసింహాపురం లో వున్న వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలకు మంగళవారం కృషి రత్న, పద్మ శ్రీ పురస్కార గ్రహీత, స్వతంత్ర ఆహార ఆరోగ్య శాస్త్రవేత్త, మిల్లెట్ మ్యాన్ అఫ్ ఇండియా, డాక్టర్ ఖాదర్ వలి రానున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సిద్దేశ్వర రావు తెలిపారు. సిరి ధాన్యాలే సంపూర్ణ ఆరోగ్యం – ఈ ఒకే ఒక్క మార్పుతో నూరేళ్ల ఆరోగ్యం అనే అవగాహన సదస్సు విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిధి డాక్టర్ ఖాదర్ వలి ప్రసంగిస్తారని కళాశాల కరెస్పాండెంట్ జి.హుస్సేన్ రెడ్డి తెలిపారు.

# కారుణ్య నియామకం క్రింద ఎంపికైన మహిళ నియామక పత్రం అందించిన మున్సిపల్ చైర్ పర్సన్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



మున్సిపాలిటీ పరిధిలోని మొడంపల్లి మున్సిపల్ ఉర్దూ హైస్కూల్ నందు అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎంప్లాయ్ పి హమీద్ భాషా మరణించిన కారణంగా వారి యొక్క ఉద్యోగాన్ని కారుణ్య నియామకం ద్వారా వారి షేక్ ఆస్మా సిద్ధికకి ప్రొద్దుటూరు మున్సిపాలిటీ నందు పర్మనెంట్ అటెండర్ పోస్టును కేటాయించి దానికి సంబంధించిన ఆర్డర్ కాపీని స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో సోమవారం మున్సిపల్ చైర్మన్ భీమునపల్లి లక్ష్మీదేవి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజా పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్కారైటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామర్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి (హెచ్.ఓ.డి హెచ్%డ%ఎస్) ఆధ్వర్యంలో పట్టణంలో ఓబుళరెడ్డిచే నిర్వహించబడుతున్న సురక్ష బ్లడ్ బ్యాంకు వారు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణదానం చేసినట్లే అని అన్నారు. ప్రోగ్రామింగ్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ బి.టెక్ మరియు ఎం.బి.ఏ విద్యార్థిని విద్యార్థులు 110 మంది రక్తదానం చేసినట్టు తెలుపుతూ అన్ని దానాల కన్నా అన్నదానం, రక్తదానం గొప్పవని అన్నదానాము కడుపు నింపితే రక్తదానం ప్రాణాలు నిలపెడుతుందని అన్నారు. డాక్టర్ అన్వర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు ఆరోగ్యవంతురాలైన వారు పురుషులైతే మూడు నెలలకొకసారి స్త్రీలైతే నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీరకల్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డి లు రక్తదానం చేసిన అభినందించారు.

# ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం

ప్రజాభూమి: బ్రహ్మంగారిమఠం



బ్రహ్మంగారి మఠం లో గల ప్రాధమీక ఆరోగ్య కేంద్రం లో ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్(పి యం ఎస్ ఎం ఏ ) కార్యక్రమం లో భాగంగా గర్భవతులు కు పండ్లు పంపిణి చేసారు. డిప్యూటీ డీ ఏం హెచ్ ఓ మల్లేష్ గారు డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ గర్భవతులు మంచి ఆహారం తీసుకుంటూ చిన్నపాటి నడక మరియు హెల్త్ సెంటర్లో చెకప్ చేయించుకొని డాక్టర్సలహాలు సూచనలు తీసుకొని ఆరోగ్యం గా ఉండాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ సాంబశివారెడ్డి హెచ్ ఎస్ పుష్పరాజు గారు మరియు హెచ్ ఎస్ వి ఎల్ రమణమ్మ హెల్త్ అసింటెంట్ దగ్గర వెంకటసుబ్బయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ ఐ ఎం ఎస్ ఒలంపియాడ్ హంట్ పరీక్షలో శ్రీ వివేకానంద విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



ఏ ఐ ఎం ఎస్ ఒలంపియాడ్ హంట్ వారి ఆధ్వర్యం లో కడపలో నిర్వహించిన పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఆదివారము నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో శ్రీ వివేకానంద హై స్కూల్, సింహాద్రిపురం విద్యార్థులు ఎస్.హిమజ జాతీయ స్థాయిలో 8వ ర్యాంకు, ఆర్.జస్మిత రెడ్డి రాష్ట్రస్థా యిలో 10 ర్యాంకు, కె. మహమ్మద్ సజన జోనల్ స్థాయిలో 1 ర్యాంకు సాధించిన విద్యార్థులను సన్మానం చేసి, మెడల్స్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.ఖాదర్ వలీ, పాఠశాల డైరెక్టర్ కె.జాఫర్ సాహెబ్, హెడ్ మిసెస్ ఎస్. షహనాజ్ బేగం, ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందించారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలన

## ప్రతి నెల 9 న పి హెచ్ సి లో విక్రయ కేంద్రం

ప్రజాభూమి ముద్దనూరు

ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి అయిన కూరగాయలను వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి పరిశీలించారు. అలాగే ప్రతి నెల 9వ తేదీన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విక్రయ కేంద్రం ఏర్పాటు చేసి గర్భవతులు తదితరులు వినియోగించుకునేటట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులు భావితరాలకు ఎంతో ఆరోగ్యం చేకూరుస్తాయని అన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను ప్రజలకు అందుబాటులో తేవడానికి కృషి చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య, ప్రకృతి వ్యవసాయ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల, నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే యువత పోరు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



విద్యార్థుల, నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే యువత పోరు కార్యక్రమం ఈ నెల 12వ తేదీన వై యస్ ఆర్ సి పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన నివాసంలో ఈ విషయమై వైసీపీ నాయకులతో కలిసి ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూజగన్ మోహన్ రెడ్డి విద్యార్థులను ప్రేమించి విద్యకు పెద్ద పీట వేశారని, నాడు - నేడు మనబడి, అమ్మఒడి, ఫీజు రీఎంబర్స్మెంట్, ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ఈ వంటి వినూత్న ఒరవడి సృష్టించారని వివరించారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యార్థులను ద్వేషంచడం ఏమిటని మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని, వారికి బాసటగా నిలుస్తూ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రేపు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయానికి ర్యాలీగా బయల్దేరి వినతిపత్రం అందచేస్తామని అందుకు ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు, నిరుద్యోగులు పాల్గొనబోతున్నారని వివరించారు. ప్రధానంగా బకాయిలు వున్న ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కానీ, నిరుద్యోగ భృతి కానీ కల్పించాలనే డిమాండ్ తో ఈ కార్యక్రమం సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైస్సార్సీపీ విద్యార్థులు, నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


# అమ్మవారికి సేవ చేయడమే లక్ష్యం

- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్
- అట్టహాసంగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం అమ్మవారికి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. ఆదివారం ఆర్యవైశ్యసంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీవాసవి కళ్యాణ మండపం, ఆర్యవైశ్య మహిళా మండలి సంఘాల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధితో పాటు సంఘం నియమ నిబంధనలకు లోబడి పని చేస్తామన్నారు. ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు రాయవరం సురేంద్ర, ఉపాధ్యక్షుడు దొంతు సుబ్బారావు, కార్యదర్శి సత్యనారాయణ, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బారావు, ఉపాధ్యక్షులు నిరంజన్, వీరేంద్రనాథ్, వంశీ, కార్యదర్శి దొంతు సతీష్, వాసవి కళ్యాణ మండపం అధ్యక్షుడు కామిశెట్టి సతీష్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఉపాధ్యక్షులు నిచ్చెనమెట్ల మాధవి, కాంభోజి నిర్మల, కార్యదర్శి వడ్లకుంట మృధుల తదితర కార్యవర్గ సభ్యులు నూతన ప్రమాణ స్వీకారం చేశారు.



# పెద్దలకు ఒకన్యాయం...పేదోళ్లకు ఒక న్యాయం..!ఇది బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారి లెక్క.

**మాకు ఎలాంటి నోటీసుఇవ్వకుండా మాభూముల్లో స్టేంచింగ్ కొడతారా అంటూ రైతుల ఆవేదన**

**పనులు ఆపకుంటే ఆత్మహత్య చేసుకుంటాం**

ప్రజాభూమి పోరుమామిళ్ల :







తాత ముత్తాతల హయాం నుండి పైరు పంటలతో సాగు చేసుకొనుచున్న భూముల్లో ఎలాంటి నోటీసులుగాని, నష్టపరిహారం గాని,ప్రత్యన్మాయ భూములు గాని ఇవ్వ కుండా దౌర్జన్యంగా మా భూముల్లో అడ్డంగా స్టేంచింగ్ త్రవ్వితే పురుగులమందు తాగి ఆత్మహత్యలు చేసుకుంటామని రైతులు కుమారి సుబ్బారావు, ఆంబోరు వెంకటసుబ్బయ్య, సుబ్బారావు లతో పాటు సుమారు 20 మంది రైతులు ఆందోళనకు దిగారు. బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారిచంద్ర మోహన్ పెద్దోళ్లకు ఒక న్యాయం పేదోళ్లకు మరొక న్యాయం చేస్తూ అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయపలుకుబడి, దన, కండ, బలం కలిగి ఆక్రమించుకున్న వారివి వదిలి1975 సంవత్సరంలో బద్వేలు తాలూకా తహాశీల్దార్ కాలంలోనే అన్ని రకాల పట్టాలు కలిగిన మా భూముల్లో చెరువు ఆక్రమణ అనేపేరుతో మా భూముల్లో బద్వేలు రెవెన్యూ డిజన్ అధికారులు స్టేంచింగ్, కొట్టి మా బ్రతుకులపై దెబ్బకొట్టాలని చూ స్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితిల్లో ఉపేక్షించేదిలేదని కుమారి సుబ్బారావు, ఆంబోరు వెంకటసుబ్బయ్య, సుబ్బారావులు మండిపడ్డారు. కడప జిల్లా కాశినాయన మండలం కొంద్రాజుపల్లి చెరువు ఆక్రమణల నుండికాపాడుటకు బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్ సారథ్యంలో చుట్టూ డ్రోన్ సర్వే చేసి హద్దులు వేసిచుట్టూ గత నాలుగు రోజులుగా స్టేంచింగ్ కొట్టిస్తున్నారు.అయితే కొంద్రాజుపల్లి గ్రామానికి చెందిన రైతులు కుటుంబ సభ్యులు స్టేంచింగ్ పనులను అడ్డు కున్నారు. కాదు, కూడదుఅంటే ఇక్కడే పురుగుల మందు తాగిఆత్మ హత్య చేసుకుంటామని హెచ్చరించారు. మాకు చెరువు నిర్మాణం జరగక మునుపే 1975 సంవత్సరంలో కుమారి సుబ్బారావుకు సర్వేనెంబర్ 320-2లో 5.00 ఎకరాలు,ఆంబోరు వెంకటసుబ్బయ్య కు సర్వే నెంబర్ 323 లో 5.00 ఎకరములు,కుమారి సుబ్బారావు కు సర్వే నెంబర్ 318 లో 5.00 ఎకరాలు పట్టా ఇచ్చారని, అప్పటి నుండి మేము,మాపిల్లలు సాగు చేసుకొనుచు వచ్చిన ఫల సాయంతో జీవనం సాగిస్తున్నా మని చెరువు నిర్మాణం లోమాభూములు కోల్పోలేద న్నారు. అయినా మాకు ప్రభుత్వం నుండి ఎటువంటి నష్టప రిహారం ఇవ్వలేదని, మరొక చోట భూములు కూడా ఇవ్వలేదన్నారు.
కానీబద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు మా భూము ల్లో స్టేంచింగ్ కొట్టేందుకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హడావిడి చేస్తున్నా రన్నారు. ప్రస్తుతంమాభూముల్లో అరటి పంట పండ్లు కోత దశలో ఉన్నాయని ఒక్క ఎకరాల్లో 4 లక్షలు విలువ చేసే అరటి పండ్లు ఉంటేవాటినితొక్కించి స్టేంచింగ్ తీస్తారాఅంటూ ఆగ్రహంవ్యక్తంచేశారు.

మాభూముల్లో పంట అంతాకోశాక సర్వే చేద్దాం, మాకు ఇచ్చిన పట్టా భూములు చూపించి, నష్టపరిహారం చెల్లించి ఆతర్వాత మాట్లాడాలన్నారు.లేకుంటే భార్య పిల్లలతో ఇక్కడే ఆత్మహత్య చేసు కుంటామని పురు గుల మందుడబ్బాలో ఆందోళన కు దిగారు .రెవెన్యూ అధికారులు న్యాయం చేస్తారా? చామంటారా ?మీరే తేల్చాలని డిమాండ్ చేశారు. దీనిపై రెవెన్యూ అధికారులు ఏమి చేస్తారో చూద్దాం.

# యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## యువత పోరు పోస్టర్లను ఆవిష్కరించిన వైయస్ మనోహర్ రెడ్డి వైకాపా నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



ఈనెల 12వ తేదీ వైకాపా పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర నూర్ భాషా సంఘ అధ్యక్షుడు రసూల్, లింగాల మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి, సారెడ్డిచంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో యువత పోరు పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లోని వైకాపా నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చా రు. విద్యార్థుల తల్లిదండ్రులకు మద్దతుగా సర్కార్ పై యువత పోరు , విద్యా దీవెన, వసతి దీవెన విడుదల చేయాలని కోరుతూ12వ తేదీ ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్లో కలెక్టర్కు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ఫీజు రివంబర్ సిమెంట్ పథకాన్ని నీరుగార్చి పేద విద్యార్థులపై చంద్రబాబు కక్ష తీర్చుకున్నారన్నారు. ఫీజు రీఎంబర్స్మెంట్ రాక విద్యార్థులు కాలేజీ యాజమాన్యాల చేతిలో వేధింపులకు గురవుతు న్నారు. నిరుద్యోగ భృతి లేదు, ఉద్యోగాలు లేవు అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, నూరుల్లా, రామ్ లక్ష్మణ్ రెడ్డి,కోళ్ల భాస్కర్, వీరారెడ్డి, కౌన్సిలర్ ఖాదర్ భాషా, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, సంపత్, శ్రీరాములు, జస్వంత్ రెడ్డి, రాజేష్ యువసేన, తుపాకుల మహి, యోహాన్ తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# భవిత ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలి

ప్రజాభూమి, వేంపల్లె

భవిత కేంద్రంలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం క్రమబద్ధీకరించి తగిన న్యాయం చేయాలని సమగ్ర శిక్ష స్టేట్ ఐ. ఈ కోఆర్డినేటర్ శ్రీమతి కల్పన శైలా ను ఐఈఆర్టి లు కోరారు. సోమవారం తనిఖీల లో భాగంగా కడపకు వచ్చిన ఆమెను ఐ.ఇ.ఆర్.టీ లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా రెగ్యులర్ చేసి న్యాయం చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వానికి తమ ద్వారా మా విన్నపాన్ని వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు సిద్ధారెడ్డి, రవికుమార్, చంద్రశేఖర్, కరుణాకర్, వంశీకృష్ణ, విజయమ్మ, యశోద, మమత, అనురాధ, లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.



# కడపలో జనసేన పార్టీ బైక్ ర్యాలీ

ప్రజాభూమి, కడప




ఈనెల 14 వ తేదీ పీఠాపురంలో జరిగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరుతూ హలో కడప, చలో పీఠాపురం అనే నినాదంతో కడపలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆ పార్టీ కడప పార్లమెంటు సమన్వయ కర్త తాతం శెట్టి నాగేంద్ర ఆద్వర్యంలో స్థానిక సంధ్య సర్కిల్ నుంచి దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్, తుంగా రమణ, జివి. రమణ, గోగు లక్ష్మీ భరత్, వేణుగోపాల్ రెడ్డి, రంజిత్ కుమార్,మాలె శివ, గజ్జల సాయి, విజయ్, సిద్దార్ధ తదితరులు పాల్గొన్నారు.

### గవర్నర్ గంగిశెట్టి కిరణ్ కుమార్ చేతుల మీదుగా

## వాసవి కుటుంబ పథకం ద్వారా వచ్చిన చెక్కును అందజేసిన వాసవి విజన్ క్లబ్ సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం



వాసవి కుటుంబ సురక్ష పథకం చెక్ పంపిణీ. కార్యక్రమం .రీజియన్-వి..పరిధిలో పామూరు వాసవి క్లబ్ సభ్యులు వి కె ఎస్పినెంబర్.10398 గల సభ్యులు కన మల్లపూడి వెంకట నాగరాజు అనారోగ్య కారణాలవల్ల మరణించడం జరిగినది. వారి కుమారులు కనుమర్లపూడి దిలీప్ కుమార్ పేరుమీద.ఉన్నచెక్కును340310=00 వారికి అందజేయడం జరిగినది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు నిర్వహించిన ఈ వాసవి కుటుంబ పథకం ద్వారా మా కుటుంబానికి ఎంతో చేయూతనిచ్చినది అని కుటుంబ సభ్యులు చాలా సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వాసవియన్స్ గోల్డెన్ స్టార్ గంగిశెట్టి కిరణ్ కుమార్ మాట్లాడుతూ వాసవి విజన్ క్లబ్ సభ్యత్వం ఉంటే ఆ కుటుంబ సభ్యులకు మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక సాయం కింద అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ డబ్బు ఆ కుటుంబానికి ఎంతో చేయూతను ఇస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంల క్యాబినెట్ సర్వీసెస్ సెక్రెటరీ సూరే. సురేంద్ర ఐఇసి ఆఫీసర్ వెలుగురి చంద్రశేఖర్ గారు,డిస్టిక్ సీఎంఆర్ ఆఫీసర్ కనుమల్లపూడి మైత్రి గారు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ముప్పసాని రాఘవ, ఇమ్మడిశెట్టి సుజాత, వనిత క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ విశ్వనాధు త్ని శ్రీ లక్ష్మి, బచ్చు జాన్సీరాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ వేద ఆయుర్వేద అండ్ పంచకర్మ హాస్పిటల్ ను ప్రారంభించిన డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని తూర్పు వీధిలో గల సాధన జూనియర్ కళాశాల ఎదురుగా సివిల్ ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి శైలజ నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వేద ఆయుర్వేద అండ్ పంచకర్మ హాస్పిటల్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంట లెక్చువల్ విభాగం జనరల్ సెక్రటరీ, శ్రీశైలం దేవస్థానం మాజి ట్రస్ట్ బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆయుర్వేద వైద్యం అందుకునే వారు ఎంతో దూరం వెళ్ళనవసరం లేకుండా మార్కాపురం మరియు పరిసర ప్రాంత ప్రజలకు మంచి సదవకాశంగా ఉందని, ఈ ఆయుర్వేద వైద్య శాల దినదినాభివృద్ధి చెందాలని డాక్టర్ కనకదుర్గ ఆకాంక్షించారు. నూతనంగా ఆయుర్వేద హాస్పిటల్ ను ప్రారంభించిన సివిల్ ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి మరియు శైలజా రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం

### తీవ్రంగా ఖండించిన విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి వీరా రావు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం లో విశ్వహిందూ పరిషత్, హిందూ చైతన్య వేదిక, హిందూ సంఘాలు ఆధ్వర్యంలో పట్టణం లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నుండిసబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన .ర్యాలీచేస్తూ అల్లరి మూకలను వెంటనే అరెస్టు చేయాలని నినాదం చేశారుఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి వీరారావు మాట్లాడుతూ.అన్నమయ్య జిల్లా రాయచోటి వీరభద్ర స్వామి పార్వేటి.ఉత్సవంమీద.కొంతమంది.అల్లరిమొక్కలురెచ్చిపోయి అడ్డుకోవడం హేమమైన చర్యని అన్నారు.దాడి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని సబ్ కలెక్టర్ వెంకట త్రివినాథ్ కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ నెంబర్ శాసనాల సరోజిని జిల్లామహిళామోర్చా.అధ్యక్షురాలు మద్దెల లక్ష్మీదేవి పట్టణ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు.మహిళా మోర్చా అధ్యక్షురాలు మిరియాల వాసుప్రియ పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు పట్టణ కార్యదర్శి గొల్ల సతీష్ కుమార్ చంద్రశేఖర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## 10 తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేసిన లయన్స్ క్లబ్ సభ్యులు

### రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టు కు ఎంపికైన విద్యార్థిని సన్మానించిన క్లబ్ సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం





మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత.పాఠశాల.ఏనుగులదిన్నెపాడు నందు లయన్స్ క్లబ్ మార్కాపురం వారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అహమ్మద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ టీ.వీ రామకృష్ణ పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా వ్రాసి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ జూనియర్ బాలికల జట్టుకు ఎంపిక కాబడిన సదరు పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని డి .జోష్ణప్రియను లయన్స్ క్లబ్ మార్కాపురం వారు సన్మానించి అభినందించారు . తదనంతరం పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్ లను లయన్స్ క్లబ్ డైరెక్టర్ మరియు సదరు పాఠశాల ఉపాధ్యాయులు అయిన శ్రీరంగాచారి అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి బీ.వీ రంగయ్య డైరెక్టర్స్ శ్రీరంగాచారి, గోపాల్ , సభ్యులు నారాయణరెడ్డి.పాఠశాల.ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ జిల్లా సమావేశం నిర్వహణ.

ప్రజాభూమి మార్కాపురం



విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వీరారావు ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణం నందు నెహ్రూ బజార్ లో గల కళ్యాణ మండపం నందు జిల్లా సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉమ్మడిశెట్టి వీరారావు, మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం వచ్చింది కాబట్టి ప్రతి గ్రామంలో మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ,పిల్లలకు వేసవి సెలవులు వస్తున్నాయి కాబట్టి భగవద్గీత మరియు రామాయణం వంటివాటిని ఆయా గ్రామాలలో పెద్దల చేత చెప్పించడం మార్చి 16 ,17 తేదీన కొలుకుల గ్రామంలో జరుగును. బ్రహ్మోత్సవాలు గాయత్రి యజ్ఞం చేయడం 108 మండపాలలో యజ్ఞ కార్యక్రమం భారీ ఎత్తున చేయడం వంటి విషయాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శేషగిరి, కోశాధికారి గురుస్వామి ,జిల్లా అధికార యక్కలి కోటేశ్వరరావు గో కార్యకర్తలు పాల్గొన్నారు...

## అక్రమార్కులకు కొండంత వరం...!!!-ప్రభుత్వ శాఖల నడుమ సమన్వయ లోపం

### -ఇరిగేషన్ భూమికి పట్టాలు మంజూరు చేసిన రెవెన్యూ శాఖ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు ఒకరిపై ఒకరు వేసుకుని చర్యలు తీసుకోకపోవడం ఆక్రమణదారులకు కొండంత వరంగా మారింది. దీంతో పట్టణంలోని పెన్నా కుముద్వతి ప్రాజెక్టుకు చెందిన కాలువ ఆక్రమణదారులకు వరంగా మారింది. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చర్యలు తీసుకోకుండా రెవెన్యూ శాఖ ఏకంగా అందులో కొంతమందికి పట్టాలను సైతం ఇవ్వడం గమనార్హం. అధికారంలో ఏ పార్టీ ఉన్నా కబ్జాదారులకు అండదండలు ఉంటే చాలు కాదేది కబ్జాకు అనర్హం అన్న చందంగా మారింది ప్రభుత్వ స్థలం. ఏ శాఖకు చెందినది అయినా సరే కబ్జాదారుల కన్ను పడితే చాలు కబ్జాకు గురవుతోందన్న విమర్శలు ఉన్నాయి. ఇందులో భాగంగా పెన్నా కుముద్వతి ప్రాజెక్టు నుంచి కొట్నూరు చెరువును కలుపుతూ కాలువ ఉన్నది. ఈ కాలువకు సంబంధించిన స్థలాలను ఆక్రమణదారులు కబ్జాలు చేసుకుని గృహాలు నిర్మాణం చేసుకోవడంతో పాటు వాణిజ్య భవనాలను సైతం నిర్మాణం చేసుకున్నారు. దీంతోపాటు హిందూపురం పట్టణానికి మూడు వైపులా ప్రధాన చెరువులు ఉన్నాయి. కాలువ స్థలాన్ని కాకుండా చెరువులను సైతం కబ్జాలు చేసుకుని భవంతులను నిర్మాణం చేసుకున్నారు. కొంతమంది అయితే ఏకంగా చెరువు స్థలాల్లో ప్లాట్లు వేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన నీటిపారుదల శాఖ అధికారులు తమకేమీ పట్టదన్నట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దీంతోపాటు చెరువులన్నీ పూడికతో పూడుకు పోయినప్పటికీ ఏ మాత్రం పట్టించు కోలేదని రైతులు వాపోతున్నారు. పురపాలక శాఖ ప్రజా అవసరాల నిమిత్తం ఇరిగేషన్ కాలువలను మురుగు కాలువలుగా మార్చుకుంది. దీనిపై సైతం ఇరిగేషన్ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులకు నామమాత్రపు లేఖ రాసి చేతులు దులుపుకుందని అభిప్రాయపడుతున్నారు. దీంతో పట్టణంలో ఉన్న చెరువులన్నీ మురికి కూపాలుగా మారిపోయాయి. ఈ శాఖ ఇలా ఉంటే ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షించాల్సిన రెవెన్యూ శాఖ అధికారులు ఇరిగేషన్ స్థలాలకు సైతం పట్టాలను మంజూరు చేసి వారికి సర్వహక్కులను కల్పించారు. దీంతో పట్టణంలో ఇరిగేషన్ స్థలం కనిపిస్తే చాలు ఆక్రమణదారుడు కబ్జా చేసుకుని వాటికి పట్టాలను సృష్టించి నిర్మాణాలు చేసుకోవడం, వాటిని విక్రయించడం చేస్తున్నారు. ఇక పట్టణంలో పూర్తి స్థాయిలో ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ శాఖకు ఉంది. ఈ శాఖ అయితే స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యతను పక్కనపెట్టి నీటిపారుదల శాఖకు సంబంధించిన కాలువలను మురుగు కాలువలుగా మార్చి మున్సిపల్ నిధులను అడ్డంగా దోచుకున్నారు. ఇలా మూడు శాఖల అధికారుల నిర్లక్ష్యానికి పట్టణంలో ఉన్న నీటిపారుదల శాఖ స్థలాలన్నీ కబ్జాదారుల హస్తగతమయ్యాయి..

### చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశాం

-యోగానంద డి.ఈ. ఇరిగేషన్ శాఖ



పెన్నా కుముద్వతి ప్రాజెక్ట్ నుంచి కొట్నూరు చెరువును కలుపుతూ ఉన్న కాలువను కొంతమంది కబ్జా చేసుకుని అక్రమ నిర్మాణాలను చేసుకున్నారు. 2023 జూన్ 9వ తేదీన అప్పటి తహసిల్దార్ పట్టణంలో నీటి పారుదల శాఖకు చెందిన స్థలాల్లో కబ్జాకు గురి అయిన వాటి వివరాలను ఇవ్వాలని ఇరిగేషన్ శాఖకు కోరడం జరిగిందన్నారు. దీంతో సమగ్ర సర్వే నిర్వహించి 103 మంది తమ ఆధీనంలో ఉన్న స్థలాలను కబ్జా చేసుకున్నారని అన్ని వివరాలతో అదే సంవత్సరం జూన్ 15వ తేదీన సమగ్ర నివేదికను తహసిల్దార్ కు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో పాటు మున్సిపల్ శాఖ అధికారులకు నేటి పారుదల శాఖకు సంబంధించిన కాలువలను మురుగు కాలువలుగా ఎలా మార్చారు అన్న విషయంలో నోటీసు సైతం ఇవ్వడం జరిగిందన్నారు. అయితే వారు ఇప్పటి వరకు ఎటువంటి సమాధానం తమ శాఖకు ఇవ్వలేదన్నారు.

### తమ శాఖకు సంబంధం లేదు

-వెంకటేష్, తహసిల్దార్



నీటి పారుదల శాఖకు సంబంధించిన స్థలాల విషయంలో తమ శాఖకు ఇటు వంటి సంబంధం లేదని. వారి స్థలాలను వారే పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ స్థలాలను మాత్రమే తమ శాఖ పరిరక్షించుకుంటుందని తెలిపారు.

## పుట్టపర్తి ఎయిర్ పోర్టు వద్ద రాష్ట్ర ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలకడానికి పోటెత్తిన జనం.

**అపూర్వ స్వాగతం పలికిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎంపీ పార్థసారథి తో పాటు పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు ,కూటమి కార్యకర్తలు**

**మంత్రి నారా లోకేష్ రాకతో జనసంద్రమైన పుట్టపర్తి రోడ్లు**

ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి:



సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎయిర్ పోర్టు వద్ద నారా లోకేష్ బాబు కి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు ,కూటమి పార్టీల నాయకులు భారీగా కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవ మహోత్సవానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు సత్యసాయి జిల్లా పుట్టపర్తి కి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు విచ్చేసిన ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టపర్తి విమానాశ్రయం వద్ద కూటమి పార్టీల నాయకులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎంపీ పార్థసారథి,టీడీపీ యువ నేత పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ,హిందూపురం జిల్లా అధ్యక్షులు అంజనేయులు ,అనంతపురం టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, రాష్ట్ర మీడియా టీడీపీ ఇన్ ఛార్జ్ బీవీ వెంకట్రాముడు , జిల్లా కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్నా, ఆర్ డి ఓ సువర్ణ లు పుష్ప గచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గం నుంచి తరలివచ్చిన కూటమి పార్టీల నాయకులను ,కార్యకర్తలును ఎయిర్ పోర్ట్ లాంఛ్ లో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరించి ప్రత్యేకంగా ఫోటోలకు దిగారు. ఎయిర్ పోర్ట్ వద్ద మంత్రి లోకేష్ బాబు కు స్వాగతం పలకడానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ జనం విచ్చేశారు. ఎయిర్పోర్టు రోడ్లన్నీ కార్యకర్తలతో జనసంద్రంగా మారింది. పుట్టపర్తి ఎయిర్పోర్ట్ రహదారి ,పుట్టపర్తి పురవీధుల్లో టీడీపీ యువ నాయకులు రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ బాబు కు ఘన స్వాగతం లభించింది. పుట్టపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు అలం నర్సానాయుడు ,మడుగు కేశవరెడ్డి , బిజెపి విష్ణువర్ధన్ రెడ్డి , శ్రీధర్ చౌదరి , పుట్టపర్తి పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు , రత్నప్ప చౌదరి ,గంగన్న , శాలెక్క గారి శ్రీనివాసులు ,గంగాధర్ నాయుడు , కన్వీనర్లు శ్రీనివాసులు ,రామకృష్ణ ,గోపాల్ రెడ్డి,శెట్టివారి జయ చంద్ర , మల్లి రెడ్డి ,మెలె శంకర్ , సలాం ఖాన్ గంగాధర్ ,ప్రవీణ్ ,చంద్రశేఖర్ , సామ ఆదినారాయణ ,జయ ప్రకాష్ ,సురేష్ చౌదరి ,శుభచంద్ర , శ్రీధర్ ,అంబులెన్స్ రమేష్ , తుమ్మల మహబూబ్ బాషా ,లక్ష్మీనారాయణ రెడ్డి, యువ కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి స్వాగతం పలికారు. పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ నుంచి పుట్టపర్తి పట్టణం గణేష్ సర్కిల్ ,చిత్రావతి రోడ్డు , కర్ణాటక నాగే పల్లి క్రాస్ , బుక్కపట్నం క్రాస్ , బుచ్చయ్య గారి పల్లి, చెంద్రాయినిపల్లి , గరుగు తండా ముదిగుబ్బ , మలక వేముల మీదుగా పట్నం, కాల సముద్రం , కుటాగుల , కదిరి కి చేరుకున్నారు.

## రంగంపేట -2 జిల్లా పరిషత్ హై స్కూల్ ను స్టేట్ అఫ్ ఆర్ట్ మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్..!

ప్రజా భూమి, చంద్రగిరి



స్వర్ణనారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రంగంపేట -2 (6 నుండి 10 వ తరగతి) జిల్లా పరిషత్ హై స్కూల్ ను స్టేట్ అఫ్ ఆర్ట్ మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డా..ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ చాంబర్ నందు రంగంపేట-2 జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధి పై జిల్లా విద్యాశాఖాదికారి కె.వి.ఎన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, శ్రీ సిటీ ప్రతి నిధులలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఆలోచనా దిశగా తమ స్వగ్రామమైన స్వర్ణ నారావారి పల్లె అభివృద్ధిలో భాగంగా చంద్రగిరి మండలం రంగంపేట -2 గ్రామం లోని పాఠశాలను స్టేట్ ఆఫ్ ఆర్ట్ మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేసేలా సంబందిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ పాఠశాలలో హై లెవెల్ స్ట్రక్చర్ తో అన్ని హంగులతో కూడిన వంట గది, డైనింగ్ హాల్, మరుగు దొడ్లు, త్రాగు నీరు, కంప్యూటర్ ల్యాబ్, ఐ ఎఫ్ పి ప్యానెల్స్, అడ్వాన్స్ స్మార్ట్ క్లాస్ రూమ్స్, స్పోర్ట్స్ కిట్స్, ప్లే గ్రౌండ్, పాత్ వే, సైన్సు ల్యాబ్ తదితర మౌలిక వసతులను అత్యాధునిక పద్ధతిలో ఏర్పాటు చేయాలని తెలిపారు. రంగంపేట -2 పాఠశాల అభివృద్ధికి శ్రీ సిటీ వారి సౌజన్యంతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు వచ్చే అకడిమిక్ కు పనులు పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. పాఠశాల లో చదువు తో పాటు స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా కో-కరికులం ఆక్టివిటీస్ లో పిల్లలకు ప్రత్యేక నైపుణ్యం కల్పించి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో బాలాజీ, రంగంపేట-2 ఎం ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సీపీ ఫీజు పోరును విజయవంతం చేద్దాం..!

### పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన

ప్రజాభూమి ,తిరుపతి



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది.. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును అందకారంలోకి నెట్టింది.. ఫీజు రీయంబర్స్ బకాయిలను ఆయా కాలేజీలకు చెల్లించకుండా చేతులు ఎత్తేయడంతో పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక.. పరీక్షలు రాయలేక.. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. ఇవన్నీ కూటమి పార్టీలకు కనిపించవు.. అందుకే ఈ గుడ్డి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 12న జరిగే ఫీజుపోరును విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా..” అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.తిరుపతి పద్మావతీ పురంలోని భూమన కరుణాకర్ రెడ్డి ఇంటి వద్ద పార్టీ ముఖ్యనేతలతో కలసి ఫీజు పోరుకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషా, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తలు భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డిలతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలతో కలసి ఫీజు పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం భూమన మాట్లాడుతూ తిరుపతి, చిత్తరూ జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద 12వ తేదీన ఫీజుపోరుపై నిరసన వ్యక్తం చేసి కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించే కార్యక్రమానికి బాధిత విద్యార్థులను పెద్ద ఎత్తున తీసుకురావాలన్నారు. ఆ బాధ్యతలను పార్టీకి అనుబందమైన విద్యార్థి విభాగం నేతలు చేపట్టాలని, వారికి ఆయా నియోజకవర్గాల పార్టీ ఇన్ చార్జిలు సహకరించాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షునిగా తమవంతు సహకారం అందిస్తానని, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా ఈ ఫీజుపోరులో భాగస్వామ్యం చేయవచ్చని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆ కార్యక్రమం జరుగుతుందని, చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు, తిరుపతి కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ఫీజుపోరుకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆ విషయాన్ని పార్టీలో ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని ఫీజుపోరును విజయవంతం చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని విన్నవించారు. అనంతరం జిల్లా పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని నియోజకవర్గాలకు విద్యార్థి విభాగం తరపున అధ్యక్షులను నియమించడం జరిగిందని, వారంతా ఉత్సాహంగా పనిచేయాలన్నారు. విద్యార్థులను తరలించే విషయంలో ఎక్కడా సమస్య రాకుండా ఆయా నియోజకవర్గాల పార్టీ ఇన్ చార్జిలు బాధ్యత తీసుకుని రవాణా సౌకర్యం కల్పించాలని విన్నవించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం నేతలు, తిరుపతి నగరపాలక సంస్థకు చెందిన పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677